


# ప్రజావీక్షణం

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

PJV
ప్రజా వీక్షణం టీవి
Subscribe

www.prajaveekshanam.in | సంపుటి:16 | సంచిక :247 | 01 శనివారం, ఆగస్టు 2026 | పేజీలు : 08 | వెల:రూ.2/-

Published from : Vijayawada, Krishna, Guntur, Kakinada, Vishakhapatnam, Vijayanagaram, Prakasham, Kadapa, Kurnool, Tirupathi, Anantapur, East Godavari, West Godavari

## నిబద్ధత కలిగిన ఉద్యమ నాయకుడు పెద్ది



- పెద్ది మృతికి కెటిఆర్ తీవ్ర సంతాపం

హైదరాబాద్,జూలై31( ప్రజా వీక్షణం ):

తెలంగాణ ఉద్యమ సహచరుడు, నర్సం పేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుద ర్శన్ రెడ్డి మరణం పట్ల బీఆర్ఎస్ వర్కి ంగ్ ప్రె సిడెంట్ కేటీఆర్ సంతాపం తెలిపారు. ...మిగతా 2 లో...

## ఇందిరమ్మ టవర్స్‌కు టెండర్ ప్రారంభం




- ఆగస్ట్ చివరలో నిర్మాణాలకు శ్రీకారం
- రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్,జూలై31( ప్రజా వీక్షణం ):

ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాలకు ఆగస్టు చివరి వారంలో శ్రీకారం చుడతామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. ...మిగతా 2 లో...

## కొత్తగా రూ.4.5 లక్షల కోట్ల విలువైన పథకాలు, ప్రాజెక్టులు



- ప్రధానమంత్రి సూర్య సరోవర్ యోజనకు 5,070 కోట్లు
- పిఎం కిసాన్ సమ్మాన్ నిధికి 3,15,614 కోట్ల రూపాయలు
- కేబినేట్ నిర్ణయాలను వెల్లడించిన అశ్వినీ వైష్ణవ్

న్యూఢిల్లీ,జూలై31( ప్రజా వీక్షణం )

:కేంద్ర కేబినెట్ నేడు రూ.4.5 లక్షల కోట్ల విలువైన పథకాలు, ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ...మిగతా 2 లో...



## అమెరికా మార్కెట్ చరిత్రలో మైక్రోసాఫ్ట్ రికార్డు

- 450 బిలియన్ డాలర్లు పెరిగిన మార్కెట్ విలువ

న్యూయార్క్,జులై31( ప్రజా వీక్షణం ):

అమెరికా మార్కెట్ చరిత్రలోనే మునుపెన్నడూ లేని ఒక అద్భుతమైన రికార్డు నమోదైంది. టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ ఏకంగా ఒక్క రోజులోనే తన మార్కెట్ విలువకు దాదాపు 450 బిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.39 లక్షల కోట్లు పెంచుకుని సరికొత్త చరిత్ర సృష్టించింది.వాల్ స్ట్రీట్ ట్రేడింగ్ చరిత్రలో ఏ ఒక్క నమోదిత కంపెనీ కూడా ఒక్క రోజు ఈ స్థాయిలో మార్కెట్ విలువను పెంచుకోలేదు. ఈ సంచలన ర్యాలీతో మైక్రోసాఫ్ట్.. ప్రముఖ ఏఐ చిప్‌మేకర్ 'ఎన్విడియా' ను వెనక్కి నెట్టి ప్రపంచంలోనే అత్యంత విలువైన పబ్లిక్ లిస్టెడ్ కంపెనీగా మళ్లీ తన స్థానాన్ని కైవసం చేసుకుంది. త్రైమాసిక ఆర్థిక ఫలితాల వెల్లడి తర్వాత మైక్రోసాఫ్ట్ షేర్లు ఒక్కసారిగా 9 శాతం పెరిగాయి.

...మిగతా 2 లో...



టామ్‌కాంకు...

# కొత్త బాధ్యతలు అప్పగింత...

- డ్రైవింగ్, విదేశీ ఉద్యోగాలకు ప్రత్యేక శిక్షణ
- స్కిల్ యూనివర్సిటీలో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు
- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి
- ఉపాధి, ఉద్యోగాల కల్పనపై సిఎం దృష్టి...

హైదరాబాద్,జూలై31( ప్రజా వీక్షణం ):

టామ్‌కాంకు కొత్త బాధ్యతలు అప్పగిస్తున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. పాస్‌పోర్టు నుంచి ఉద్యోగం వరకు సేవలు అందజేయాలని సూచించారు. విదేశీ ఉద్యోగాల కోసం టామ్‌కాం, మ్యాన్‌పవర్ కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్నట్లు తెలిపారు. యువత ఉపాధి, నైపుణ్యాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో యువత ఉపాధి, నైపుణ్యాలపై శక్తి శాఖ అధికారులతో సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు పలు అంశాలపై కీలక ఆదేశాలు జారీ చేశారు. ...మిగతా 2 లో...



## విదేశీ విద్యార్థులపై ఫీజుల పిడుగు

- లక్ష డాలర్ల ఫీజుపై ట్రంప్ కసరత్తు

న్యూయార్క్,జులై31( ప్రజా వీక్షణం ):

అంతర్జాతీయ విద్యార్థుల నుంచి ట్రంప్ సర్కారు లక్ష డాలర్ల ఫీజు వసూల్ చేసే ప్రణాళిక వేసింది. అమెరికా వర్సిటీల్లో విద్యాభ్యాసం పూర్తి చేసిన తర్వాత అక్కడే పని చేయాలను కుంటున్న స్టూడెంట్స్ నుంచి లక్ష డాలర్లు వసూల్ చేసే ఆలోచనలో ట్రంప్ సర్కారు ఉన్నట్లు తెలుస్తోంది. వాల్ స్ట్రీట్ జర్నల్ దీనిపై కథనాన్ని రాసింది. హెచ్1-బీ వీసాదారుల నుంచి లక్ష డాలర్ల ఫీజు వసూల్ చేయాలన్న ప్రతిపాదనను అమెరికా కోర్టు కొట్టివేయడంతో.. ట్రంప్ సర్కారు కొత్త మార్గాన్ని అన్వేషిస్తున్నది. విద్యార్థులకు ఇచ్చే ఎఫ్-1 వీసాలకు ఎక్స్‌టెన్షన్‌గా భావించే ఆప్టికల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ వీసాలపై అధిక ఫీజును వసూల్ చేయాలని ఆ దేశ హోంశాఖ భావిస్తున్నట్లు ద వాల్ స్ట్రీట్ జర్నల్ తన కథనంలో వెల్లడించింది. ఓపీటీ ప్రోగ్రామ్ ప్రకారం విదేశీ విద్యార్థులు తాము విద్యను పూర్తి చేసుకున్న ప్రాంతంలో సుమారు మూడేళ్ల వరకు పనిచేసే అవకాశం ఉంటుంది.

...మిగతా 2 లో...

## ప్రధాని మోడీ వీడియో మార్ఫింగ్

- మెటాపై సైబర్ క్రైమ్ పోలీసుల కేసు
- పులువురు సోషల్ మీడియా యూజర్లపైనా కేసు

హైదరాబాద్,జూలై31( ప్రజా వీక్షణం ):

భారత ప్రభుత్వం, ప్రముఖ సోషల్ మీడియా దిగ్గజం 'మెటా' మధ్య కొనసా గుతున్న వివాదం మరింత ముదిరింది. కేంద్ర మంత్రిత్వ శాఖ గురువారం మెటాకు మరోసారి నోటీసులు జారీ చేయగా, తాజాగా హైదరాబాద్ పోలీసులు కూడా రంగంలోకి దిగారు. మెటా ఇండియా హెడ్ అరుణ్ శ్రీనివాస్‌తో పాటు పలువురు సోషల్ మీడియా యూజర్లపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. భారత ప్రధాని నరేంద్ర మోడీకి సంబం ధించిన ఓ వీడియోను ఎఐ సాంకేతికతతో మార్ఫింగ్ చేసి, సోషల్ మీడియాలో వ్యాప్తి చేసినట్లు ఆరోపణలు రావడంతో ఈ చర్యలు తీసుకున్నారు. ...మిగతా 2 లో...



## బిఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది

# కన్నుమూత....


- చికిత్స పొందుతూ హైదరాబాద్‌లో మృతి
- అభిమాన నాయకుడు మరణంతో విషాద

వరంగల్,జూలై31( ప్రజా వీక్షణం ):

తెలంగాణ ఉద్యమ కెరటం, కేసీఆర్ ప్రధాన అనుచరుడు, నర్సంపేట రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన రైతు బాంధవుడు, ఉమ్మడి వరంగల్ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర సాధనలో తనదైన ముద్ర వేసి అందరి మన్ననలు పొందిన ఉద్యమ నేత, నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఇకలేరు. ఈ వార్తను నర్సంపేట ప్రజలే కాదు, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు సైతం జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ నెల 26న తీవ్రమైన గుండెపోటు రావడంతో వెంటనే హనుమకొండలోని రోహిణి ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం సికింద్రాబాద్ యశోద ఆసుపత్రికి తరలించారు. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్, మరో మాజీ మంత్రి హరీశ్ రావు దగ్గరుండి హైదరాబాద్‌కు తరలించారు. గత ఐదు రోజులుగా చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున ఉదయం 12 గంటల 51 నిమిషాలకు కన్నుమూశారు.

...మిగతా 2 లో...





## హెల్త్ కేర్ ట్రస్ట్ నిధుల సద్వినియోగం

- అధికారులతో సమీక్షించిన సిఎస్ సంజయ్ జాజు

హైదరాబాద్,జూలై31( ప్రజా వీక్షణం ):

తెలంగాణ ఉద్యోగుల హెల్త్ కేర్ ట్రస్ట్‌పై రాష్ట్ర సీఎస్ సంజయ్ జాజు శుక్రవారం సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.

...మిగతా 2 లో...

## తానొక ఆప్త మిత్రున్ని, ఉద్యమ సహచరున్ని కోల్పోయా

- పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం పట్ల కేసీఆర్ సంతాపం
- పార్టీ అండగా ఉంటుందని చెప్పిన బీఆర్ఎస్ అధినేత



హైదరాబాద్,జూలై31( ప్రజా వీక్షణం ):

పెద్ది మృతితో తానొక ఆప్త మిత్రున్ని ఉద్యమ సహచరున్ని కోల్పోయానని బిఆర్ ఎస్ అధినేత కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేసారు. కుటుంబ సభ్యులకు పార్టీ కార్య కర్తలకు పెద్ది అభిమానులకు ప్రగాఢ సాన ుభూతిని ప్రకటించారు. పెద్ది కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది... కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని కేసీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమకారుడు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం పట్ల పార్టీ అధినేత కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతితో తన సంతాపాన్ని ప్రకటించారు. ఉద్యమ సహచరున్ని, ఆప్త మిత్రున్ని కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేస్తూ పెద్ది మరణం పట్ల కేసీఆర్ తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. ...మిగతా 2 లో...

# సంపాదకీయం

## పార్లమెంట్‌ను సాగనివ్వని ... లాఠీఛార్జ్, పెల్లెట్ గన్స్ !

పార్లమెంట్ సజావుగా సాగడం లేదు. వారం దాటినా కార్యక్రమాలు చేపట్టలేక పోయారు. కేవలం పేపర్ లీక్ బిల్లు మాత్రం ఆమోదం పొందింది. ఇక అనేకానేక సమస్యలు ఉన్నా వాటిపై చర్చ సాగుతుందన్న నమ్మకం లేదు. ఎందుకంటే గతంలోనూ ఇలాగే సాగింది. గత పార్లమెంట్ రికార్డును పరిశీలిస్తే ఇదే కనిపిస్తుంది. విపక్షాలు కేవలం ఆందోళనలతో పార్లమెంట్‌ను స్తంభింప చేస్తున్నారు. పార్లమెంట్‌లో లాఠీఛార్జ్÷-పై చర్చకు పట్టుబట్టడం ద్వారా తమ మొండి వైఖరిని కనబరుస్తున్నారు. పార్లమెంట్ బయటా ప్లకార్డులతో ప్రదర్శనలు చేస్తున్నారు. విద్యార్థులపై లాఠీఛార్జ్, పెల్లెట్ గన్స్ వాడడంపై నిలదీస్తున్నారు. అమిత్ షా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తుండడంతో సభ సాగడం లేదు. ఇలా ఉభయసభలు రోజూ వాయిదా పడుతూనే ఉన్నాయి. జంతర్ మంతర్ వద్ద విద్యార్థుల ఆందోళనలపై పోలీసులు జరిపిన లాఠీఛార్జ్, టియర్ గ్యాస్ ప్రయోగం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. చట్టాన్ని కాపాడాల్సిన పోలీసులే బలప్రయోగానికి దిగడంపై ప్రతిపక్ష పార్టీలు హక్కుల సంఘాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. అయితే జంతర్ మంతర్ ఘటనలో పలుఉవరు పోలీసులు కూడా తీవ్రంగా గాయపడ్డారు. కొందరి తలలు పగిలాయి. ఎందరో రక్తమోడారు. దీనిపై ఎవ్వరూ మాట్లాడడం లేదని ఆయా కుటుంబాలు వాపోతున్నాయి. ఇదంతా ఒక ఎత్తయితే పోలీసులు రెండురకాల ఒత్తిళ్లను ఎదుర్కొంటుంటారు. ఆందోళనలను అణచివేయడంతో పాటు, తమతను తాము కాపాడుకుంటూ, పై అధికారులను కాపాడాలి. ఈ సందర్భంగా వారు విధిలేని సమయంలో లాఠీఛార్జ్‌కు పాల్పడాల్సి వస్తుంది. ఇకపోతే అనేక సందర్భాల్లో అతిగా కూడా వ్యవహరించిన సంఘటనలు ఉన్నాయి. భారతీయ నాగరిక్ సురక్ష సంహిత ప్రకారం ఎలాంటి గుంపునైనా చెదరగొట్టడానికి నోటీసులు ఇచ్చిన తర్వాతే బలప్రయోగం చేయాలి. మానవ హక్కుల కమిషన్ నిబంధనల ప్రకారం కౌన్సెలింగ్, హెచ్చరికల తర్వాతే అత్యల్ప బలాన్ని ఉపయోగించాలి. రాజ్యాంగం పౌరులకు కల్పించిన ప్రాథమిక హక్కులను క్షేత్రస్థాయిలో పోలీసులు పూర్తిగా కాలరాస్తున్నారు. అరెస్టు సమయంలో పాటించాల్సిన చట్టబద్ధమైన ప్రక్రియలు కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయి. అరెస్టు నిబంధనలు ఎల్లప్పుడూ పాటిస్తున్నామని కేవలం 41 శాతం మంది పోలీసులు మాత్రమే అంగీకరిస్తున్నారు. అరెస్టు చేసిన వ్యక్తులకు కారణాలు చెప్పడం, వైద్య పరీక్షలు నిర్వహించడం వంటివి సరిగ్గా జరగడం లేదు. నిందితులు తమ న్యాయవాదిని సంప్రదించే హక్కును శాశ్వతంగా రద్దు చేయాలని 20 శాతం మంది పోలీసులు వాదిస్తున్నారు. లాఠీఛార్జీలు, హింసాత్మక సంఘటనల్లో గాయపడిన పౌరుల లెక్కల విషయంలో అధికారిక గణాంకాలు వాస్తవాలకు దూరంగా ఉన్నాయి. మానవ హక్కుల ఉల్లంఘనలు, కస్టడీ మరణాల వివరాల సేకరణలో మన డేటా వ్యవస్థ విఫల మవుతోంది. పోలీస్ వ్యవస్థలో సమూల సంస్కరణలు తేకపోతే ప్రజాస్వామ్య వ్యవస్థకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. పౌరుల హక్కుల రక్షణతో పాటు చట్ట పాలన సక్రమంగా సాగేలా చూడటమే ప్రజాస్వా మ్యానికి శ్రీరామరక్ష. ఒత్తిళ్లకు తలొగ్గి అక్రమ మార్గాలను ఎంచుకోవడం పోలీసు వ్యవస్థకే తీవ్ర నష్టం కలిగిస్తుంది. పోలీసులు చట్టానికి లోబడి పనిచేసేలా ఉన్నతాధికారులు, ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. శిక్షణ సమయంలో మానవ హక్కుల పట్ల అవగాహన పెంచడం ద్వారానే పౌర హక్కుల పరిరక్షణ సాధ్యమవుతుంది. కానీ స్టేటస్ ఆఫ్ పోలీసింగ్ ఇన్ ఇండియా 2025 సర్వేలో వెల్లడైన నిజాలు అందరినీ దిగ్భ్రాంతికి గురిచేస్తున్నాయి. 17 రాష్ట్రాల్లోని 8,276 మంది పోలీసుల అభిప్రాయాలను సేకరించగా విస్తుపోయే విషయాలు బయటపడ్డాయి. పోలీసు శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల్లో ఎక్కువ మంది తమ చర్యలపై ఎలాంటి విచారణ ఉండకూడదని భావిస్తున్నారు. ఈ సర్వేలో వెల్లడైన గణాంకాలు దేశంలో పోలీసుల అధికార దుర్వినియోగానికి అద్దం పడుతున్నాయి. సర్వేలో పాల్గొన్న వారిలో 70 శాతానికి పైగా పోలీసులు బాధ్యతల నిర్వహణలో బలప్రయోగం చేసినా తమపై ఎలాంటి శిక్ష పడకూడదని స్పష్టం చేస్తున్నారు. కోర్టు విచారణ లేకుండానే అనుమానితులను అరెస్టు చేసి డిటైన్ చేసే అధికారం పోలీసులకు ఉండాలని 69 శాతం మంది కోరుకుంటున్నారు. ప్రజల్లో భయం పుట్టించడానికి కఠిన పద్ధతులు ఉపయోగించడం అత్యంత అవసరమని 55 శాతం మంది పోలీసులు అభిప్రాయపడ్డారు. నిరసనకారులపై లాఠీఛార్జీలు, టియర్ గ్యాస్ ప్రయోగాలు చూస్తున్నప్పుడు ప్రతీ ఒక్కరి మనసులో మెదిలే ప్రశ్న ఇది. నేరస్థుల పట్ల కఠినంగా వ్యవహరించడానికి సమాజం నుంచి వస్తున్న ఒత్తిడే కారణమని పోలీసులు చెబుతున్నారు. శాంతిభద్రతల పరిరక్షణ పేరుతో అమాయకులు సైతం పోలీసుల ఆగడాలకు బలవుతున్నారు. నిందితులపై తీవ్రంగా విరుచుకుపడటానికి ప్రజల ఒత్తిడే ప్రధాన కారణమని మూడింట రెండు వంతుల మంది పోలీసులు చెబుతున్నారు. . నేరాల నియంత్రణకు అసాంఘిక శక్తుల ముందస్తు అరెస్టులు చాలా ఉపయోగపడతాయని 48 శాతం మంది స్పష్టం చేశారు. నిర్బంధాల కోసం ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేయాలని 43 శాతం మంది కోరుతున్నారు. 2024 రైతు ఆందోళనలు, మణిపూర్ నిరసనల్లో పదుల సంఖ్యలో విద్యార్థులు గాయపడినా ఎన్‌సిఆర్‌బి రికార్డుల్లో కేవలం ఇద్దరేనని చూపించారు. ఈ క్రమంలో ఆందోళనల సమయంలో పోలీసుల తీరును విమర్శించే వారు, వాటిని ఎలా కంట్రోల్ చేయాలో చెప్పాల్సి ఉంది. పోలీసులకు సరైన దిశానిర్దేశం చేయాలి.

## కొత్తగా రూ.4.5 లక్షల కోట్ల విలువైన పథకాలు, ప్రాజెక్టులు

మొదటిపేజీ తరువాయి

ఈ వివరాలను మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. మొత్తం 4,50,988 కోట్ల రూపాయల కేటాయింపునకు కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు. ప్రధానమంత్రి సూర్య సరోవర్ యోజనకు 5,070 కోట్ల రూపాయలు కేటాయించామని చెప్పారు. ఇప్పటికే తలసరి సౌర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంలో భారత్ మొదటి స్థానంలో ఉందని మంత్రి అన్నారు. ఈ పథకం కింద డ్యామ్‌లు, సరస్సులపై ఫ్లోటింగ్ సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి 5000 మెగా వాట్స్ విద్యుత్ ఉత్పత్తి చేసేలా లక్ష్యాన్ని నిర్దేశిరచుకున్నామని అన్నారు. రాబోయే ఐదేళ్లల్లో ఎ÷-లోటింగ్ సోలార్ ప్యానెల్ విద్యుత్ ఉత్పత్తిని 7 రెట్లు పెంచుతామని చెప్పారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధికి 3,15,614 కోట్ల రూపాయలు కేటాయించి నట్టు మంత్రి తెలిపారు. 2026-2030 మధ్య కాలానికి ఈ మొత్తాన్ని కేటాయించినట్టు తెలిపారు. ఇక సముద్ర మంథన్ పథకానికి 84,084 కోట్ల రూపాయలను కేంద్రం కేటాయించింది. 2030-31 వరకూ ఈ మొత్తాన్ని వినియోగించనున్నారు. సముద్రం అడుగున దాగున్న ముడిచమురు, సహజవాయువు వనరుల గుర్తింపు కోసం కేంద్రం ఈ పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఖేలో ఇండియా పథకానికి సంబంధించి కేంద్రం రాబోయే ఐదేళ్ల కాలానికి రూ.29,054 కోట్లు కేటాయించిందని కూడా మంత్రి తెలిపారు. యూనీ డైరెక్షనల్ ట్విన్ ట్యూబ్ టన్నుల్స్ నిర్మాణానికి 9,779 కోట్ల రూపాయలు కేటాయించామని చెప్పారు.

## నిబద్ధత కలిగిన ఉద్యమనాయకుడు పెద్ది

మొదటిపేజీ తరువాయి

నిబద్ధత కలిగిన ఉద్యమ నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం తనను తీవ్ర దిగ్భ్రాం÷-రతికి, విషాదానికి గురిచేసిందని తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో ఆయన కోలుకుని తిరిగి ప్రజల మధ్యకు వస్తారనే ఆశతో ఎదురుచూశాం.. కానీ, ఆయన ఇక మన మధ్య లేరన్న వార్త ఎంతో బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో పెద్ది సుదర్శన్ రెడ్డి పోషించిన పాత్ర చిరస్మరణీయమని కేటీఆర్ అన్నారు. ఉద్యమ ఆశయాలను జీవితాంతం నమ్మి, ప్రజల పక్షాన నిలబడి, పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేసిన నాయకుడిగా పెద్ది సుదర్శన్ రెడ్డి ఎప్పటికీ గుర్తుండిపోతారని తెలిపారు. పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం భారత రాష్ట్ర సమితి పార్టీకి మాత్రమే కాదు, తెలంగాణ సమాజానికి కూడా తీరని లోటు అని అభిప్రాయపడ్డారు. ఆయన చూపిన నిబద్ధత, సేవా తపన, ఉద్యమ స్ఫూర్తి పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని కొనియాడారు. పెద్ది సుదర్శన్ రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని కేటీఆర్ ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు అభిమానులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ఆ కుటుంబానికి ప్రసాదించాలని ఆ భగవంతుడిని వేడుకున్నారు.

## తానొక ఆప్త మిత్రున్ని, ఉద్యమ సహచరున్ని కోల్పోయా

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన మలిదశ పోరాటంలో, వరంగల్లు జిల్లా ఉద్యమంలో, తనతోపాటు కలిసి నడిచిన జ్ఞాపకాలను కేసీఆర్ ఈ సందర్భంగా స్మరించుకున్నారు. పెద్దిని బతికించుకోవడానికి పార్టీ చేసిన విశ్వప్రయత్నాలూ, డాక్టర్లు చేసిన కృషి విఫలం కావడం పట్ల కేసీఆర్ మనోవేదనను వ్యక్తం చేశారు. తెలంగాణనే శ్వాసగా, నీతి నిజాయితీతో ప్రజాజీవనం కొనసాగిస్తూ సాగించిన రాజకీయ ప్రస్థానం ఆదర్శప్రాయమన్నారు. పోరాటాల ఖిల్లా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నర్సంపేట గడ్డపై బీఆర్ఎస్ గులాబీ జెండాను ఎగురవేసి, మొక్కవోని ధైర్యంతో ఉద్యమించిన ధీరుడు సుదర్శన్ రెడ్డి అని కేసీఆర్ గారు కొనియాడారు. ఉద్యమకాలం నుంచి చివరిశ్వాస వరకూ గులాబీ జెండా నీడలో, పార్టీ అడుగుజాడల్లో నడిచిన పెద్ది, అటు పోరాటంలోనూ, ఇటు నియోజకవర్గ అభివృద్ధి లోనూ తనకంటూ చెరగని ముద్ర వేసుకున్నాడని తెలిపారు. పార్టీ పట్ల అత్యంత విధేయతతో పనిచేసిన పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం పార్టీకి తీరని లోటని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసు ఒత్తిళ్లు, నాన్-బెయిలబుల్ కేసులు, జైలు నిర్బంధాలకు కూడా లొంగని పెద్ది సుదర్శన్ రెడ్డి ఉద్యమ పటిమ, ధైర్య సాహసాలు, స్ఫూర్తి, ఆయన చేసిన సేవలు నియోజకవర్గ కార్యకర్తలు ప్రజల హృదయాల్లో చెరగని ముద్రవేసుకుంటాయని అన్నారు. పెద్దిని కోల్పోయి శోక తప్త హృదయులై ఉన్న భార్యాపిల్లలకు పార్టీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. నియోజకవర్గ పార్టీ కార్యకర్తలు ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని అధినేత సూచించారు. పెద్ది సుదర్శన్ రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, పెద్ది కుటుంబ సభ్యులకు, నియోజకవర్గ కార్యకర్తలు అభిమానులకు, కేసీఆర్ గారు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## బిఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది కన్నుమూత...

మొదటిపేజీ తరువాయి

తమ అభిమాన నాయకుడు, ఉద్యమ సారథి పెద్ది సుదర్శన్ రెడ్డి ఇకలేరనే విషయాన్ని నర్సంపేటతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు నమ్మలేకపోతున్నారు. పెద్ది అకాల మరణం వరంగల్ జిల్లాలో విషాదాన్ని నింపింది. ఆయన మృతికి ఉమ్మడి వరంగల్‌తో పాటు యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా తమ నివాళులు అర్పిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నల్లబెల్లి మండలం నుంచి జడ్పీటీసీగా గెలుపొందిన పెద్ది సుదర్శన్ రెడ్డి, కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) టీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత కాంగ్రెస్‌కు రాజీనామా చేసి టీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమ నేత కేసీఆర్ వెంటే నడిచారు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన నాయకుల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాలో పెద్ది సుదర్శన్ రెడ్డి మొదటి వరుసలో నిలిచారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ సాధన కోసం ప్రపంచ స్థాయిలో రికార్డు సృష్టించిన భారీ బహిరంగ సభను వరంగల్‌లోని ప్రకాశ్‌రెడ్డిపేటలో పెద్ది సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఆ రోజు నుంచి ఈ రోజు వరకు ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన ప్రధాన సభల బాధ్యతలను ఉద్యమ నేత కేసీఆర్ పెద్ది సుదర్శన్ రెడ్డికే అప్పగించేవారు. ఏల్కతుర్తిలో జరిగిన టీఆర్ఎస్ భారీ సభ కూడా ఆయన నిర్వహణలోనే జరిగింది.అధికారంలో ఉన్నామా లేదా అనేది కాదు? ప్రజలకు ఏమి చేశామనేదే ముఖ్యం అనే భావనతో పనిచేసిన నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి. 2014లో నర్సంపేట నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయినప్పటికీ, అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్ రావు సహకారంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నర్సంపేట నియోజకవర్గానికి దేవాదుల ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను తీసుకొొచ్చి, పాకాల సరస్సును నింపి నర్సంపేట ప్రజల గుండెల్లో రైతు బాంధవుడిగా చిరస్మరణీయమైన ముద్ర వేశారు. మాదన్నపేట వాగుపై సిద్దాం నిర్మించి, నర్సంపేట నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందేలా కృషి చేశారు. రైతు బాంధవుడిగా సుదర్శన్ రెడ్డి పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరి మనసులో చెరగని ముద్ర వేశారు.

## టామ్‌కాంకు...కొత్త బాధ్యతలు అప్పగింత...

మొదటిపేజీ తరువాయి

విదేశాలకు వెళ్లే కార్మికుల పూర్తి వివరాలను నమోదు చేయాలని సీఎం మార్గనిర్దేశం చేశారు. టామ్‌కాంకు మాజీ ఐఎఫ్ఎస్ అధికారిని సీఈవోగా నియమిస్తామని అన్నారు. డ్రైవింగ్, విదేశీ ఉద్యోగాలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జర్మన్, జపనీస్, కొరియన్ సహా విదేశీ భాషలకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. బ్లూ కాలర్ ఉద్యోగ శిక్షణార్థులకు స్కాలర్‌షిప్‌లపై అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. ఇంజినీరింగ్, ఐటీఐ, పాలిటెక్నిక్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఏటీసీల్లో ఈవీ సర్వీసింగ్, డ్రోన్ టెక్నాలజీ కోర్సులు ప్రవేశపెడతామని చెప్పుకొచ్చారు. నర్సుల గ్లోబల్ డిమాండ్‌కు అనుగుణంగా కొత్త నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామితో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పధాని మోడీ వీడియో మార్ఫింగ్

మొదటిపేజీ తరువాయి

అనే కోణంలో సైబర్ క్రైమ్ పోలీసులు సమగ్ర విచారణ జరుపుతున్నారు. వీటిని రూపొందించి, షేర్ చేసిన ప్రతి ఒక్కరి పాత్రపై ఆరా తీస్తున్నారు. ఇటీవలే హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు మెటా ప్రతినిధులను పిలిపించి, ఎలాట్‌ఫామ్‌లలో ఓఎ స్కామ్‌లు, నకిలీ ప్రకటనలు, మార్ఫింగ్ కంటెంట్‌ను గుర్తించి తొలగించే ప్రక్రియపై వివరణ కోరారు. దీనిపై స్పందించిన మెటా ప్రతినిధులు అధికారుల ముందు హాజరై, తమ వద్ద ఉన్న కంటెంట్ మోడరేషన్ విధానాలు, నిబంధనల వివరాలను సమర్పించారు. ప్రస్తుతం ఈ విచారణ ప్రాథమిక దశలోనే ఉందని పోలీసులు స్పష్టం చేశారు. డిజిటల్ ఆధారాల ప్రకారమే అన్ని ఆరోపణలను పరిశీలిస్తామని, ప్రస్తుతం ఎవరిపై నేరం రుజువు కాలేదని, దర్యాప్తు ఫలితాల ఆధారంగానే తదుపరి చర్యలు ఉంటాయని తెలిపారు.

## అమెరికా మార్కెట్ చరిత్రలో మైక్రోసాఫ్ట్ రికార్డు

మొదటిపేజీ తరువాయి

ఫలితంగా ఒక్క రోజులోనే పొందిన ఈ అదనపు మార్కెట్ విలువ, దక్షిణాఫ్రికా, వియత్నాం, టర్కీ వంటి దేశాల మొత్తం స్టాక్ మార్కెట్ విలువల కంటే చాలా పెద్దది కావడం విశేషం. ఈ చరిత్రాత్మక ర్యాలీ వెనుక ఉన్న ప్రధాన కారణం మైక్రోసాఫ్ట్‌కు చెందిన 'అజూర్' క్లౌడ్ బిజినెస్. విశ్లేషకులు ఊహించిన దానికంటే అజూర్ క్లౌడ్ ఆదాయం మెరుగైన వృద్ధిని కనబరిచింది. గత కొద్ది కాలంగా మైక్రోసాఫ్ట్ ఏఐ మౌలిక వసతులు, డేటా సెంటర్లు, చిప్‌లపై బిలియన్ల కొద్దీ డాలర్లను గుమ్మరిస్తోంది. ఈ భారీ పెట్టుబడులు నిజంగానే లాభాలను తెచ్చిపెడతాయా అనే సందేహాలకు ఈ ఆర్థిక ఫలితాలు స్పష్టమైన సానుకూల సమాధానాన్ని ఇచ్చాయి. రాబోయే త్రైమాసికంలో కూడా ఏఐ-ఆధారిత క్లౌడ్ సేవల డిమాండ్ బలంగా ఉంటుందని కంపెనీ వేసిన అంచనాలు నిజమయ్యాయి. గత కొన్ని నెలలుగా.. టెక్ కంపెనీలు ఏఐ కోసం చేస్తున్న ఖర్చులను తగ్గించుకుంటాయేమోనని ఇన్వెస్టర్లలో ఆందోళన నెలకొంది. అయితే మైక్రోసాఫ్ట్ సాధించిన ఈ విజయం ఆ అనుమానాలను పటాపంచలు చేసింది. కార్పొరేట్ ప్రపంచం ఏఐ సేవలకు భారీగా ఆర్డర్లు ఇస్తోందని, ఆ డిమాండ్‌ను అందుకోగల క్లౌడ్ సంస్థలకు ఇది బంగారు అవకాశమని నిరూపితమైంది. మైక్రోసాఫ్ట్ సాధించిన ఈ రికార్డు వృద్ధి.. ఎన్విడియా, అమెజాన్, ఆల్ఫాబెట్ (గూగుల్) వంటి ఇతర ఏఐ ఆధారిత దిగ్గజాలపై కూడా మార్కెట్ విశ్వాసాన్ని రెట్టింపు చేసింది.

## విదేశీ విద్యార్థులపై ఫీజుల పిడుగు

మొదటిపేజీ తరువాయి

2024 నాటి రికార్డుల ప్రకారం సుమారు 4 లక్షల 19వేల విదేశీ విద్యార్థులు ఓపీటీ స్కీమ్ కింద అమెరికాలో పనిచేస్తున్నట్లు తెలిసింది. హెచ్1-బీ వీసాదారులపై లక్ష డాలర్ల ఫీజును వసూల్ చేయడాన్ని అమెరికాలోని టెకీ కంపెనీలు వ్యతిరేకించాయి. అమెరికా వర్సిటీల్లో చదివే విద్యార్థులకు ఆ కంపెనీలే ఎక్కువ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుంటాయి.

## ఇందిరమ్మ టవర్స్‌కు టెండర్ ప్రారంభం

మొదటిపేజీ తరువాయి

క్యూర్ లో ఇందిరమ్మ టవర్స్ టెండర్ పక్రియ ప్రారంభం చేస్తామన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. తొలి విడతలో 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇళ్ల నిర్మాణం చేపడతామని తెలిపారు. మరో 4 నియోజకవర్గాల్లో స్థలాల గుర్తింపు పూర్తయిందని చెప్పారు. లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఆగస్టు 10వ తేదీ తర్వాత ఈ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం లేదన్నారు. ఆధార్‌తో పాటు ఓటర్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్, బ్యాంక్ పాస్‌బుక్ కూడా చెల్లుబాటు అవుతుందని వివరించారు. ఇల్లు రాకపోతే రూ.10 వేల ఈఎండీ 100 శాతం రీఫండ్ చేస్తామని స్పష్టం చేశారు. యూపిఐ లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా చెల్లిస్తే అదే ఖాతాకు నగదు రీఫండ్ చేస్తామని చెప్పారు. ఒక్కో ఫ్లాట్ మార్కెట్ విలువ రూ.40 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు ఉందని వివరించారు. లబ్దిదారుల పేరుపై 20 నుంచి 22 గజాల అన్‌డివైడెడ్ షేర్ ఉచితంగా రిజిస్ట్రేషన్ చేస్తామని తెలిపారు. ఫలక్‌నుమా ప్యాలెస్ సమీపంలోనూ ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు. పేదలకు అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో గౌరవప్రదమైన నివాసం కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి తెలిపారు.

## హెల్త్ కేర్ ట్రస్ట్ నిధుల సద్వినియోగం

మొదటిపేజీ తరువాయి

హెల్త్ కేర్ ట్రస్ట్ నిధుల సద్వినియోగంపై సంబంధిత అధికారులకు సీఎస్ దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో పలు అశాలపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని మరింత బలోపేతం చేయాలని దిశానిర్దేశర చేశారు. చికిత్స ప్యాకేజీ రేట్లపై సమగ్ర సమీక్షకు నిర్ణయించినట్లు తెలిపారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ, సబ్ కమిటీల ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆయా ఆస్పత్రుల సేవల నాణ్యతపై నిరంతర పర్యవేక్షిస్తున్నట్లు స్పష్టం చేశారు. అత్యవసర వైద్య సేవలకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలని సీఎస్ సంజయ్ జాజు మార్గనిర్దేశర చేశారు. 24 గంటల హెల్ప్ సిస్టమ్, వేగవంతమైన అనుమతి పక్రియ చేపట్టాలని సూచించారు. ఉద్యోగులు, పెన్షనర్లకు ఆలస్యం లేకుండా వైద్య సహాయం అందజేయాలని ఆదేశించారు. పారదర్శకంగా, సమర్థవంతంగా ట్రస్ట్ నిర్వహించాలని సీఎస్ సంజయ్ జాజు సూచించారు.

# కూటమి ప్రభుత్వ పాలనలో లబ్దిదారునికి అందిన ఎల్‌ఓసీ చెక్కు..

### నారా చంద్రబాబు నాయుడు ప్రజా సంక్షేమ పాలన : సొసైటీ చైర్మన్ జోనుబోయిన సోంబాబు చేతుల మీదుగా ఎల్‌ఓసీ అందజేత !

టీ. నర్సాపురం జులై 31 (ప్రజా వీక్షణం)

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సుపరిపాలనలో, ప్రజా సంక్షేమమే పరమావధిగా ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వ హయాంలో టీ. నర్సాపురం మండలంలో మరో కీలక సహాయం అందజేయబడింది. ఏలూరు జిల్లా టీ. నర్సాపురం మండల పరిధిలో ఉన్న బాధితులు దోద్దుల మంగ కుమారుడైన దోద్దుల లక్ష్మి నారాయణ అనారోగ్య సమయాల్లో అత్యవసర వైద్య సహాయం కోసం ఎదురుచూస్తున్న తరుణంలో, ప్రభుత్వం తరపున ఆయనకు అండగా నిలుస్తూ ఎల్‌ఓసీ చెక్కు మంజూరైంది. ఈ మేరకు చెక్కుపై ఉన్న రూ. 2,98,991/- (రెండు లక్షల తొంబై ఎనిమిది వేల తొమ్మిది వందల తొంబై ఒక్క రూపాయలు) మొత్తానికి సంబంధించిన ఎల్‌ఓసీ చెక్కును టీ. నర్సాపురం మండల సొసైటీ చైర్మన్ జోనుబోయిన సోంబాబు స్వయంగా అందజేసి భరోసానిచ్చారు. ఈ సందర్భంగా చైర్మన్ జోనుబోయిన సోంబాబు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తోందని, నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వ సహాయాలు నేరుగా అందేలా నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకోవడమే




కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఆయన ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సొసైటీ చైర్ పర్సన్ జోనుబోయిన సోంబాబు , మోదుగు రామారావు, ఉయ్యూరి నాగేశ్వరరావు , కిలారి సాంబశివరావు, నిడమర్రు ప్రెసిడెంట్ కొనకళ్ల మోహన్, రాచబత్తుల వెములయ్య, కాకాని గంగరాజు, ఆళ్ల వెంకట్ , చింతం నరసింహారావు తదితర కూటమి నాయకులు, సొసైటీ పాలకవర్గ సభ్యులు, కార్యకర్తలు మరియు గ్రామ పెద్దలు ఘనంగా పాల్గొని లబ్ధిదారుడు దోద్దుల లక్ష్మి నారాయణ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబానికి వడ్డి రఘురామ్ నాయుడు అండ

తాడేపల్లిగూడెం ప్రతినిధి జులై 31 ( ప్రజా వీక్షణం )

పెంటపాడు మండలంలోని కే. పేంటపాడు గ్రామానికి చెందిన గోకా వెంకటేష్ తండ్రి అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలుసుకున్న తాడేపల్లిగూడెం నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త వడ్డి రఘురామ్ నాయుడు శుక్రవారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఆందోళన చెందవద్దని, పార్టీ తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల కుటుంబాలకు ఏ ఆపద వచ్చినా తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని చెప్పారు. బాదితునికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని, వైద్యుల సూచనలు పాటించాలని కుటుంబ సభ్యులకు సూచించారు. అనంతరం రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేసి బాధిత కుటుంబానికి చేయూతనిచ్చారు. వడ్డి రఘురామ్ నాయుడు చూపిన ఆత్మీయత, ఆర్థిక సహాయానికి గోకా వెంకటేష్ కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ తాడేపల్లిగూడెం పట్టణ అధ్యక్షులు గొర్రెల శ్రీనివాస్, గ్రామీణ మండల అధ్యక్షుడు చిట్టూరి బాపన్న, పెంటపాడు వైసిపి గ్రామ పార్టీ అధ్యక్షులు బర్ల జయ రాంబాబు, బండారు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# డీఆర్వో సేవలు అభినందనీయం: జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట

### జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్‌కు ఘన వీడ్కోలు

బాపట్ల: జూలై 31 ( ప్రజా వీక్షణం )

జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) గంగాధర్ గౌడ్ ఉద్యోగ విరమణ సందర్భంగా జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట మాట్లాడుతూ,డీఆర్వో గంగాధర్ గౌడ్ ప్రభుత్వ సేవలో అంకితభావం, క్రమశిక్షణ, నిజాయితీతో విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి విశేష సేవలందించారని కొనియాడారు. వివిధ హోదాల్లో సమర్థవంతంగా పనిచేస్తూ జిల్లా పరిపాలనలో తనదైన ముద్ర వేశారని అన్నారు. ఉద్యోగ జీవితంలో ఆయన ప్రదర్శించిన సేవాభావం, నిబద్ధత యువ అధికారులకు ఆదర్శ ప్రాయమని పేర్కొన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట డీఆర్వో గంగాధర్ గౌడ్‌ను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు. ఉద్యోగ విరమణ సందర్భంగా గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ, ప్రభుత్వ సేవలో తనకు సహకరించిన ఉన్నతాధికారులు, సహచర ఉద్యోగులు, సిబ్బంది అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్ సూపరింటెండెంట్ మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ కూడా ఉద్యోగ విరమణ చేశారు. ప్రభుత్వ సేవలో ఆయన అందించిన సేవలను అధికారులు కొనియాడి ఘనంగా



సన్మానించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల, రేపల్లె, చీరాల ఆర్డీవోలు హరి, శ్రీదేవి, నరసింహారావు,కలెక్టర్ కార్యాలయ ఏఓ,మల్లికార్జున, తహసీల్దార్లు, జిల్లా స్థాయి అధికారులు,రెవెన్యూ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొని డీఆర్వో గంగాధర్ గౌడ్‌తో పాటు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్‌కు శుభాకాంక్షలు తెలియజేసి,వారి సేవలను అభినందించారు.


# డీఆర్వో సేవలు అభినందనీయం: జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట

### జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్‌కు ఘన వీడ్కోలు

బాపట్ల: జూలై 31 ( ప్రజా వీక్షణం )

జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) గంగాధర్ గౌడ్ ఉద్యోగ విరమణ సందర్భంగా జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట మాట్లాడుతూ,డీఆర్వో గంగాధర్ గౌడ్ ప్రభుత్వ సేవలో అంకితభావం,క్రమశిక్షణ, నిజాయితీతో విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి విశేష సేవలందించారని కొనియాడారు. వివిధ హోదాల్లో సమర్థవంతంగా పనిచేస్తూ జిల్లా పరిపాలనలో తనదైన ముద్ర వేశారని అన్నారు. ఉద్యోగ జీవితంలో ఆయన ప్రదర్శించిన సేవాభావం, నిబద్ధత యువ అధికారులకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట డీఆర్వో గంగాధర్ గౌడ్‌ను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు. ఉద్యోగ విరమణ సందర్భంగా గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ, ప్రభుత్వ సేవలో తనకు సహకరించిన ఉన్నతాధికారులు, సహచర ఉద్యోగులు, సిబ్బంది అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్ సూపరింటెండెంట్ మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ కూడా ఉద్యోగ విరమణ చేశారు. ప్రభుత్వ సేవలో ఆయన అందించిన సేవలను అధికారులు కొనియాడి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల, రేపల్లె, చీరాల ఆర్డీవోలు హరి, శ్రీదేవి, నరసింహారావు,కలెక్టర్ కార్యాలయ ఏఓ,మల్లికార్జున, తహసీల్దార్లు,జిల్లా స్థాయి అధికారులు,రెవెన్యూ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొని డీఆర్వో గంగాధర్ గౌడ్‌తో పాటు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్‌కు శుభాకాంక్షలు తెలియజేసి,వారి సేవలను అభినందించారు.




# సోషల్ మీడియా వలలో మహిళలు.. లైంగిక వేధింపులు: ఎస్ఐ అరెస్ట్

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జులై 31 (ప్రజా వీక్షణం న్యూస్)

సోషల్ మీడియా ద్వారా మహిళలను పరిచయం చేసుకుని, వారిని నమ్మించి లైంగిక వేధింపులు, బలవం తపు శారీరక సంబంధాలు, బెదిరింపులకు పాల్పడిన సబ్ ఇన్‌స్పెక్టర్ కదిరే శ్రీకాంత్ ను సుబేదారి పోలీ సులు అరెస్ట్ చేశారు. ఈ విషయాన్ని సుబేదారి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎం. రంజిత్ కుమార్ వెల్లడించారు. పోలీసుల వివరాల ప్రకారం.. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావు పేట మండలానికి చెందిన కదిరే శ్రీకాంత్ (38) 2014 బ్యాచ్‌కు చెందిన సబ్ ఇన్‌స్పెక్టర్. వివాహితుడైన అతడు సోషల్ మీడియా ద్వారా మహిళలకు ఫ్రెండ్ రిక్వెస్ట్‌లు పంపి పరిచయా లు పెంచుకుని, వారి వ్యక్తి గత పరిస్థితులను ఆసరా గా చేసుకుని మానసికంగా, శారీరకంగా వేధించేవాడని విచా రణలో తేలింది. 2025లో ఓ మహిళతో ఫేస్‌బుక్ ద్వారా పరిచయం పెంచుకున్న నిందితుడు, తాను పోలీసు అధికారిన ని నమ్మబలికి ఆమెతో సన్నిహిత సంబంధాలు ఏర్పర చుకున్నాడు. అనంతరం వరంగల్‌లోని ఆమె నివాసానికి వెళ్లి బల వంతంగా లైంగిక దాడికి పాల్పడినట్లు, తర్వాత పలుమార్లు హోటళ్లకు తీసుకెళ్లి లైంగికంగా వేధించినట్లు పోలీసులు తెలిపారు. బాధితురాలి నగ్న చిత్రాలు తన వద్ద ఉన్నాయని అబద్ధం చెప్పి, విషయం బయటకు చెబితే చంపేస్తానంటూ బెదిరించ డం, వీడియో కాల్స్ ద్వారా అసభ్యకరంగా వేధించడం, డబ్బులు డిమాండ్ చేయ డం వంటి చర్యలకు కూడా పాల్పడినట్లు వెల్లడైంది. బాధితురాలు తన డబ్బు లు తిరిగి ఇవ్వాలనికోరగా, రాజకీయ నాయకుల మద్ద తు తనకు ఉందని,ఎవరూ ఏమీ చేయలేరని బెదిరించి నట్లు పోలీసులు తెలిపారు బాధితురాలు సుబేదారి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో అరెస్ట్ భయం తో నిందితుడు విధులకు హాజ రు కాకుండా గోవా, హైదరాబాద్, నిజా మాబా ద్ తదితర ప్రాంతాల్లో తలదాచుకున్నాడు. పోలీ సులు గుర్తించకుండా ఉండేందుకు వాడిన సిమ్ కార్డులను ధ్వంసం చేసి, కేవలం వై-ఫై ద్వారా మాత్ర మే కమ్యూనికేషన్ కొనసా గించినట్లు విచారణలో వెల్లడై ంది. సాంకేతిక ఆధారాలు, విశ్వస నీయ సమాచారంతో నిజామా బాద్‌లో నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు, సుబేదారి పోలీస్ స్టేషన్‌కు తరలించి కోర్టులో హాజరుపరిచారు. హనుమకొండ జిల్లామూడో అదనపు న్యాయస్థానం నిందితుడికి 14 రోజుల రిమాండ్ విధించింది. అంతే కాకుండా, హైదరా బాద్‌కు చెందిన మరో యువతిని వివాహం చేసుకుం టానని నమ్మించి లైంగికంగా దోపిడీ చేసిన కేసు కూడా జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్‌లో నమోదై ఉన్నట్లు విచారణలో వెల్ల డైంది. మహిళలు సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులతో పరిచయాలు పెంచుకునే విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి వేధింపులు ఎదు రైనా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని ఇన్‌స్పెక్టర్ ఎం. రంజిత్ కుమార్ సూచించారు.

# వరంగల్ డీఎంహెచ్‌వో గా డా. బి. రాజారెడ్డి బాధ్యతల స్వీకరణ

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జులై 31 (ప్రజా వీక్షణం న్యూస్)

వరంగల్ జిల్లా వైద్య ఆరో గ్య అధికారిగా (డీఎం హెచ్‌వో) డా. బి. రాజారెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డా. సత్య శారదను మర్యాదపూర్వ కంగా కలిసి జిల్లాలో వైద్య సేవలపై చర్చించారు. తర్వాత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వ హించి, ప్రజలకు నాణ్యమై న, సకాలంలో వైద్య సేవ లు అందించడమే లక్ష్యమ ని పేర్కొన్నారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని అధికారుల కు సూచించారు. వివిధ ఉద్యోగ సంఘాల ప్రతి నిధులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.




# గజపతినగరం పరిధిలోని అన్ని మండలాల నుంచి భోగాపురం విమానాశ్రయం వరకు బస్సుల ట్రయల్ రన్ విజయవంతం

### ట్రయల్ రన్ ఏర్పాట్లను పర్యవేక్షించిన గజపతినగరం నియోజకవర్గ పరిశీలకులు వలవల మల్లికార్జునరావు (బాబ్జి)

తాడేపల్లిగూడెం ప్రతినిధి జులై 31

, (ప్రజా వీక్షణం)

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఆగస్టు 1న భోగాపురంలో జరగనున్న అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం గజపతినగరం పరిధిలోని అన్ని మండలాల నుంచి భోగాపురం విమానాశ్రయం వరకు బస్సుల ట్రయల్ రన్‌ను విజయ వంతంగా నిర్వహించారు. గజపతి నగరం నియోజకవర్గ పరిశీలకులుగా వ్యవహరిస్తున్న తెదేపా తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇంచార్జ్, భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జి) బస్సుల ట్రయల్ రన్ ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బస్సుల రాకపోకలు, మార్గాలు, సమయపాలన, భద్రతా ఏర్పాట్లపై అధికారులతో సమన్వయం చేస్తూ వారికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వలవల మల్లికార్జునరావు (బాబ్జి) మాట్లాడుతూ భోగాపురం అంతర్జాతీయ విమానా



శ్రయం ప్రారంభోత్సవం ఉత్తరాంధ్ర అభివృద్ధిలో ఒక చారిత్రక ఘట్టమని, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు, పర్యాటక రంగం, పారిశ్రామి కాభివృద్ధికి కొత్త దారులు తెరుచుకుంటాయని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి పాలనలో రాష్ట్ర మౌలిక వసతుల అభివృద్ధి వేగంగా కొనసాగు తోందన్నారు. ఆగస్టు 1న జరిగే ప్రారంభోత్సవానికి దేశ ప్రధాని నరేంద్ర మోదీ హాజరుకానున్నారని, ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటింటికి పెన్షన్ పంపిణీలో భాగస్వామ్యం కావాలి

## శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు

బాపట్ల : జూలై 31 ( ప్రజా వీక్షణం )

తెలుగుదేశం,జనసేన,బీజేపీ పార్టీల కూటమి నాయకులు,కార్యకర్తలు ఆగష్టు 1న నిర్వహించనున్న ఎన్ టీ ఆర్ సామజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు పిలుపునిచ్చారు.ఆగష్టు 1వ తేది శనివారం ఉదయం 7గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు అధికార యంత్రాంగంతో సమన్వయం చేసుకుని వార్డు ప్రెసిడెంట్లు,గ్రామ పార్టీ అధ్యక్షులు,నాయకులు ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్లు అందజేయాలనీ సూచించారు.

# గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజును మర్యాదపూర్వకంగా కలిసిన వలవల బాబ్జి, చిలకలూరిపేట ఎమ్మెల్యే పుల్లారావు

తాడేపల్లిగూడెం ప్రతినిధి జూలై 31(ప్రజా వీక్షణం)

తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్, భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జి), చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు శుక్రవారం విజయనగరంలో గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజును వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. గవర్నర్ అశోక్ గజపతిరాజును పుష్పగుచ్ఛం, శాలువాతో వారు ఘనంగా సత్కరించారు.



# ఘనంగా హాజరత్ మమ్మద్ గౌస్ బాబా ఉర్సు..

దేవరకద్ర జులై 31 ప్రజా వీక్షణం

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక రైల్వేస్టేషన్ లో ఉన్న హాజరత్ మహమ్మద్ గౌస్ బాబా ఆరవ ఉర్సు వేడుకలను ప్రజలు శుక్రవారం రాత్రి ఘనంగా జరుపుకున్నారు. ఉ ర్సు సందర్భంగా రైల్వే స్టేషన్ నుంచి పురవీధుల గుండా గంధోత్సవ ఊరేగింపు నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు కూడా అక్కడ మొక్కులు తీర్చుకున్నారు . ఈ వేడుకల్లో గౌస్ బాబా కుమారులు, అలాగే సత్యనారాయణ అక్కడున్న గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఈనెల 1 నుంచి 31వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు..

## జిల్లా ఎస్పీ జానకి..

దేవరకద్ర జులై 31 ప్రజా వీక్షణం




శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని శనివారం నుంచి 31వ తేదీ వరకు నెల రోజులపాటు మహబూబ్నగర్ జిల్లా యుక్తంగా 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ జానకి, శు క్రవారం ఒక ప్రకటనలోతెలిపారు. సెక్షన్ 30 అమల్లో ఉన్న కాలంలో పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ప్రజలు ప్రజాప్రతినిధులు వివిధ సంఘాల నాయకులు ధర్నాలు కానీ రాస్తారోకో గాని నిరసనలు గాని ర్యాలీలు గాని పబ్లిక్ మీటింగ్స్ గాని సభలు సమావేశాలు ఎటువంటివి నిర్వహించాలని ఆమె తెలిపారు. సెక్షన్ 30 అమలులో ఉన్నప్పుడు ఎవరు కూడా శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రజా ధనానికి నష్టం కలిగించే ఎలాంటి వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదని ఆమె తెలిపారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన కఠినంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు.

# సంచలనం సృష్టిస్తున్న పాపికొండల పులి..

## బంధించేందుకు అటవీ శాఖ ఉక్కుపాదం!

## మహారాష్ట్ర, పూణే నిపుణుల రంగప్రవేశం .. క్షేత్రస్థాయిలో అటవీ లిశాఖ అధికారుల పర్యవేక్షణలో పులి కోసం ప్రత్యేక ఆపరేషన్

ఏలూరు, జూలై 31:(ప్రజా వీక్షణం)





ఏలూరు - రాజమండ్రి - కాకినాడ - చింతూరు పాపికొండ నేషనల్ పార్క్ ప్రాంతాలలో సంచరిస్తున్న పులిని సురక్షితంగా బంధించేందుకు అటవీ శాఖ అన్ని రకాల చర్యలను ముమ్మరం చేసిందని జిల్లా అటవీ శాఖాధికారి పి.వి. సందీప్ రెడ్డి తెలిపారు.రాష్ట్ర అటవీ శాఖ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ ఉత్తర్వుల మేరకు పులిని పట్టుకునేందుకు మహారాష్ట్ర, పూణేకు చెందిన నిపుణుల ప్రత్యేక బృందాలను రంగంలోకి దించామని ఆయన వెల్లడించారు. పరిస్థితిని స్వయంగా సమీక్షించేందుకు చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ డాక్టర్ టి. జ్యోతి, తాము, మరియు డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్లు స్వయంగా క్షేత్రస్థాయికి వచ్చి పరిశీలించామన్నారు.ప్రస్తుతం ఈ పులి కొండలు, గుట్టలతో కూడిన కష్టతరమైన భూభాగంలో చాలా తెలివిగా సంచరిస్తోందని, ఈ కారణంగా దానిని పట్టుకోవడం సవాలుగా మారిందని తెలిపారు. అయితే, పులి మైదాన ప్రాంతాల్లోకి వచ్చిన వెంటనే దానిని రసాయన పద్ధతి ద్వారా మత్తుమందు ఇచ్చి పట్టుకోవడానికి అటవీ శాఖ బృందాలు పూర్తి సిద్ధంగా ఉన్నాయని స్పష్టం చేశారు.ప్రతిరోజూ పులి సంచారాన్ని నిరంతరం ట్రాక్ చేస్తూ.. కంద్రిక గూడెం, లంకపాకల, రంగాపురం, నూతిరామన్నపాలెం, గుం జవరం, మెరకగూడెం, రవ్వవారి గూడెం, పాలకుంట, దండిపూడి, పి.ఆర్. గూడెం, ఉప్పెల్లి, ముంజులూరు గ్రామాలు మరియు సమీప గ్రామాల ప్రజలను డప్పు చాటింపులు మరియు మైక్ అనౌన్స్మెంట్ల ద్వారా అప్రమత్తం చేయడం జరుగుతోందని పేర్కొన్నారు. కన్నాపురం, పోలవరం, కుక్కునూరు మరియు జంగారెడ్డిగూడెం ఫారెస్ట్ రేంజ్ అధికారులు, సిబ్బంది అంతా అత్యంత అప్రమత్తంగా ఉంటూ పులిని సురక్షితంగా పట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నారని, ప్రజలు కూడా తగిన జాగ్రత్తలతో అప్రమత్తంగా ఉండాలని సందీప్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# పేదల వైద్యానికి అత్యంత ప్రాధాన్యమిస్తున్న కూటమి ప్రభుత్వం

## నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

## ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

తాడేపల్లిగూడెం ప్రతినిధి జూలై 31

(ప్రజా వీక్షణం)



పేదల వైద్యం కోసం కూటమి ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తుందని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 76 మంది లబ్ధిదారులకు మంజూరైనరూ.17,98,640 విలువైన చెక్కులను, 10 మందికి ఎల్ ఓ సి ద్వారా మంజూరైన రూ. 22,61,708 కలిపి మొత్తం 86 మంది లబ్ధిదారులకు రూ రూ.49,60,348 విలువైన చెక్కులను స్థానిక కార్యాలయంలో శుక్రవారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ గత రెండేళ్లలో నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో మొత్తం 1075 మంది లబ్ధిదారులకు రూ.6,74,60,417 లు అందజేశామని తెలిపారు. ప్రజలు తనపై అపారమైన విశ్వాసంతో భారీ మెజారిటీ తో గెలిపించారని, అందుకు అనుగుణంగా నిరంతరం ప్రజాసేవకే అంకితమై పనిచేస్తున్నానని చెప్పారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సమర్థవంతమైన నాయకత్వంలో సంక్షేమం, అభివృద్ధి సమాంతరంగా సాగుతున్నాయని తెలిపారు. పేదలకు వైద్య సహాయం, రైతులకు పెట్టుబడి సాయం, మౌలిక వసతుల కల్పనలో కూటమి ప్రభుత్వం వేగంగా పనిచేస్తోందని తెలిపారు.గత వైసిపి ప్రభుత్వంలో రైతులకు సకాలంలో ధాన్యం సొమ్ము అందక అనేక కష్టాలు పడ్డారని అన్నారు. ప్రస్తుతం 24 నుంచి 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో సొమ్ములు జమ అవుతున్నాయని చెప్పారు. అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, రహదారుల అభివృద్ధి వంటి కీలక పనులు వేగంగా కొనసాగుతున్నాయని వివరించారు. జగన్ కు ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు, అభివృద్ధి కనిపించడం లేదని, తప్పుడు విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతోందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం స్థానిక కార్యాలయంలో ప్రతిరోజూ పీజీఆర్ఎస్ నిర్వహిస్తున్నామని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు వీలైనంత మేలు చేయటమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. బిజెపి నియోజకవర్గ ఇంచార్జ్ ఈతకోట తాతాజీ మాట్లాడుతూ నిజాయి తీపరుడు, దానశీలి బొలిశెట్టి శ్రీనివాస్ ఎమ్మెల్యేగా ఉండటం ఈ నియోజకవర్గ ప్రజల అదృష్టమని కొనియాడారు. కేంద్ర సహకారంతో రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తుందని, కూటమి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# నేలకొరిగిన తెలంగాణ ఉద్యమ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి







## నర్సంపేటలో విషాదఛాయలు..

## అభిమానులు, కార్యకర్తల కన్నీరు మున్నీరు

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జులై 31

(ప్రజా వీక్షణం న్యూస్)

తెలంగాణ ఉద్యమ కారుడు, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కన్నుమూశారు. హైదరాబాద్‌లోని సికిం ద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన శుక్రవారం అర్ధరాత్రి 12:51 గంటలకు మృతి చెంది నట్లు వైద్యులు అధికారికం గా ప్రకటించారు. కొంతకాలంగా అనారోగ్యంతో చికి త్స పొందుతున్న ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించ డంతో వైద్యులు ప్రత్యేక చికిత్స అందించినప్పటికీ ఫలితం లేకపోయింది. పెద్ది సుదర్శన్ రెడ్డి మృతివార్తతో నర్సంపేటతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలో విషాదఛాయలు అలుము కున్నాయి. ఆసుపత్రి వద్ద కు అభిమానులు, పార్టీ కార్యకర్తలు, బంధువులు, శ్రేయోభిలాషులు భారీగా చేరుకుని నివాళులర్పిం చారు.

### విద్యార్థి దశ నుంచే రాజకీయ ప్రస్థానం

నల్లబెల్లి మండలానికి చెందిన పెద్ది సుదర్శన్ రెడ్డి విద్యార్థి దశలోనే కాంగ్రెస్ అనుబంధ విద్యార్థిసంఘం ఎన్ఎస్‌యూఐలో రాజకీ య ప్రస్థానం ప్రారంభించా రు. అనంతరం యువజన కాంగ్రెస్, మండల కాంగ్రెస్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా వివిధ బాధ్య తలు నిర్వహించారు.

### టీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి కీలక పాత్ర

2001లో టీఆర్ఎస్ ఆవి ర్భావం సందర్భంగా పార్టీ లో చేరిన ఆయన అదే ఏడాది నల్లబెల్లి జడ్పీటీసీ గా విజయం సాధించారు. తర్వాత ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్, జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర కార్యదర్శి, పొలిట్‌బ్యూరో సభ్యుడిగా పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేశారు.తెలంగాణ ఉద్యమ సమయంలో వరంగల్ కేంద్రంగా జరిగిన ఉద్యమాలు, మహాగర్జన సభలు, ప్రజా చైతన్య కార్యక్రమాలకు నాయకత్వం వహించారు.

### ఎమ్మెల్యేగా సేవలు

2014 ఎన్నికల్లో ఓటమి చెందినప్పటికీ ప్రజల్లోనే కొనసాగిన ఆయన, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో నర్సంపే ట నుంచి విజయం సాధిం చి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యా రు. అనంతరం శాసనసభ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యుడిగా, తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొ రేషన్ చైర్మన్‌గా సేవలం దిం చారు. నియోజకవర్గ అభి వృద్ధి, తాగునీరు, రహదా రులు, విద్య, వైద్యం, వ్యవ సాయ రంగాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు.

### ఉద్యమ నేతకు అన్ని వర్గాల నివాళి

తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుడిగా గుర్తింపు పొందిన పెద్ది సుదర్శన్ రెడ్డి అనారోగ్య సమయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు తో పాటు పలువురు నాయ కులు ఆయన కోలుకోవాల ని ఆకాంక్షించారు. ఆయన మరణం పట్ల రాష్ట్రవ్యాప్తం గా పలువురు రాజకీయ నాయకులు, ఉద్యమకారు లు, అభిమానులు సంతాపం తెలిపారు.“తెలంగాణ ఉద్యమంలో చిరస్థాయిగా నిలిచిన నాయకుడిగా పెద్ది సుదర్శన్ రెడ్డి పేరు చరిత్రలో నిలిచిపోతుంది”

అంటూ పలువురు నేతలు నివాళులర్పించారు.

## శాకంబరి అవతారంలో కన్యకా పరమేశ్వరి..

దేవరకద్ర జులై 31 ప్రజా వీక్షణం

దేవరకద్ర మండల కేంద్రంలోని స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆషాడ మాసం మూడో శుక్రవారం సందర్భంగా వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు శాకంబరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అంతకుముందు అర్చకులు హరి శంకర శర్మ అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి పట్టు వస్త్రాలతో పూలతో అలంకరణ చేసి శాఖంబరి అవతారంలో అమ్మవారు రూపుదిద్దుకున్నారు. ఆలయంలో అమ్మవారికి మహిళలు ప్రత్యేక పూజా కార్యక్రమంలో నిర్వహించి తదుపరి కుంకుమార్చన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో కన్నయ్య మహిళలు పాల్గొన్నారు.





## తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్..

దేవరకద్ర జులై 31 ప్రజా విక్షణం

దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, శుక్రవారం తెల్లవారు జామున తిరుమల తిరుపతి లో ఉన్న వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అక్కడ ఆలయ సిబ్బంది వారు ఎమ్మెల్యేకు శాలువాతో సన్మానం చేశారు. దేవరకద్ర నియోజకవర్గంలోని ప్రజలందరూ కూడా క్షేమంగా ఉండాలని ఆయన స్వామివారిని కోరారు.



## హరితహారం మణిహారం..

దేవరకద్ర జులై 31 ప్రజా వీక్షణం

హరితహారం ఒక మణి హారం లాంటిదని దానిని ప్రతి ఒక్కరు కూడా సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సర్పంచ్ శివకుమార్ కోరారు. మండల పరిధిలోని బసవయ్య పల్లి గ్రామంలో శుక్రవారం ఇంటింటికి మొక్కలు పంపిణీ చేసి నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు ఎంతో దోహదపడతాయని అందుకోసం ప్రతి ఒక్కరు కూడా ఇంటి వద్ద మొక్కలు నాటాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్, వార్డు సభ్యులు మరియు గ్రామస్థులు పాల్గొని ప్రతి ఇంటి వద్ద మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత. నాటిన మొక్కలను సంరక్షించి, పచ్చదనాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు.




## స్థానిక సమస్యపై తక్షణ స్పందన :...

### కొయ్యలగూడెం పంచాయతీ ఈవో రుక్మిణికి వార్డు సభ్యుని కృతజ్ఞతలు

కొయ్యలగూడెం:జులై 31(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలంలో ఉన్నా గ్రామ పంచాయతీ పరిధిలోని స్థానిక ఎస్సీ పేట పదో వార్డులో నెలకొన్న డ్రైనేజీ సమస్యపై పంచాయతీ ఈవో రుక్మిణి తక్షణమే స్పందించారు. వార్డులో డ్రైనేజీలు పూర్తిగా నిండిపోవడంతో పాటు దోమల బెడద తీవ్రమై ప్రజలు పడుతున్న ఇబ్బందిని గుర్తించి, వెంటనే పంచాయతీ సిబ్బందిని రంగంలోకి దించారు.సమస్యను తమ దృష్టికి తీసుకురాగానే ఈవో రుక్మిణి బాధ్యతాయుతంగా వ్యవహరించి, సిబ్బందితో డ్రైనేజీలలో పూడికలు తీయిం చే పనులను వేగవంతం చేయించారు. ప్రజా సమస్యల పట్ల ఆమె చూపుతున్న చొరవను పదో వార్డు మాజీ సభ్యులు రవి కొయ్యలగూడెం ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ.. ప్రజల ఇబ్బందిని అర్థం చేసుకుని, క్షణం కూడా ఆలస్యం చేయకుండా పనులు వేగవంతం చేయించిన పంచాయతీ ఈవో రుక్మిణికి ప్రత్యేక కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలియజేశారు.



## పాఠశాల అభివృద్ధికి 'జనసేన' తోడైతే.. ఫలితం పక్కా!





**జట్ల సత్యనారాయణ సేవలు వర్ణనాతీతం..: జనసేన సీనియర్ నాయకులు చింతలపూడి నవీన్ గ్రాండ్ సెల్యూట్**

**సమస్య వింటే చాలు .. స్పాట్‌లోనే సొల్యూషన్ చూపే 'ఫైర్' లీడర్ జట్ల!లిసత్యనారాయణ**

**జనసేన ఏ ఎం సీ డైరెక్టర్ జట్ల సత్యనారాయణ చేతులు మీదుగా లి జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు 'మేము సైతం' ఆధ్వర్యంలో 200 స్టీల్ ప్లేట్లు పంపిణీ**

టి.నర్సాపురం, జులై 31 (ప్రజా వీక్షణం):

"మాటలు చెప్పడం కాదు.. చేతల్లో చూపించడమే జనసేన నైజం! విద్యార్థుల సంక్షేమం, పాఠశాలల అభివృద్ధి విషయంలో వెనకడుగు వేసేదే లేదు" అని జనసేన పార్టీ సీనియర్ నాయకులు చింతలపూడి నవీన్ ఈ సభలో సింహగర్జన చేశారు. శుక్రవారం టి.నర్సాపురం మండలం లో ఉన్నా జెడ్పీ హైస్కూల్‌లో "మేము సైతం" మిత్ర బృందం, ఎస్.డి. నాసర్ పాషా నేతృత్వంలో విద్యార్థుల మధ్యాహ్న భోజనం కోసం 200 మందికి స్టీల్ భోజన ప్లేట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం బి. లింగస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పోలవరం ఏ ఎం సీ డైరెక్టర్ జట్ల సత్యనారాయణ తో పాటు జనసేన సీనియర్ నాయకులు చింతలపూడి నవీన్ ముఖ్య అతిథులుగా హాజరై నవీన్ తన ఉగ్ర రూపాన్ని సభలో గర్జించారు. జట్ల సత్యనారాయణ సేవా నిరతికి నిదర్శనం.. సమస్యపై స్పాట్ రెస్పాన్స్! అంటూ ఈ సందర్భంగా జనసేన సీనియర్ నాయకులు చింతలపూడి నవీన్ మాట్లాడుతూ.. ఏఎంసీ డైరెక్టర్ జట్ల సత్యనారాయణ పై ప్రశంసల వర్షం కురిపించారు. "జట్ల సత్యనారాయణ అంటే కేవలం పదవి ఉన్న నాయకుడు కాదు.. నిత్యం ప్రజల కోసం, విద్యార్థుల భవిష్యత్తు కోసం తపించే 'రియల్ హీరో'! పాఠశాలలో సైకిల్ షెడ్ లేక పిల్లలు పడుతున్న ఇబ్బంది వినబడటమే ఆలస్యం.. క్షణాల్లో స్పందించారని అంతేకాకుండా పోలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు దృష్టికి తీసుకెళ్లి వెంటనే సైకిల్ షెడ్ నిర్మిస్తామని మరలా పిల్లల సమక్షంలో మైకులోనే అందరికి వినపడేలా హామీ ఇచ్చారంటే ఆయన కమిట్‌మెంట్ ఏపాటిదో అర్థం చేసుకోవచ్చు. ప్రజాసేవలో ఆయన వేగం ముందూ లేదు.. వెనకా లేదు!" అంటూ ఒక రాకెట్ లా దూసుకుపోతున్నారని అని నవీన్ కొనియాడారు. అలాగే ఈ కార్యక్రమం లో జనసేన ఏ ఎం సీ డైరెక్టర్ జట్లా సత్యనారాయణ మాట్లాడుతూ సవాళ్లను అధిగమిస్తాం పాఠశాలను తీర్చిదిద్దుతాం అంటూ 'మేము సైతం' మిత్రబృందం ఆధ్వర్యంలో గతంలో 600 ప్లేట్లు, ఇప్పుడు మరో 200 ప్లేట్లు ఇచ్చి గొప్ప దాతృత్వాన్ని చాటుకుందన్నారు. సైకిల్ షెడ్ నిర్మాణంతో పాటు పాఠశాల విద్యార్థుల క్రీడా సామాగ్రి కొనుగోలుకు తన సొంత నిధుల నుంచి ఆర్థిక సాయం అందిస్తానని ప్రకటించి సభలో చప్పట్ల మోత మోగించారు! ఇటీవల పదో తరగతి, ఇంటర్‌లో సత్తా చాటి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు చేతుల మీదుగా రూ. 5,000 నగదు బహుమతి అందుకున్న ఐదుగురు విద్యార్థినులను నాయకులు ప్రత్యేకంగా అభినందించి, వారి స్ఫూర్తిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో 'మేము సైతం' ప్రతినిధులు ఎస్.డి. నాసర్ పాషా, కొరివి శేషారావు, కొరివి నాగేశ్వరరావు, పింగుల మధులతో పాటు కూటమి నాయకులు తోట సత్యనారాయణ, పి.ఎస్. పవన్ కుమార్, తోట రామకృష్ణ, దాసరి పుల్లారావు, వరికూటు రాజేష్, చిలక ఏసుబాబు, కొల్లంటి శ్రీను, నూతి నాగరాజు, ఉపాధ్యాయులు ఎస్. చైతన్యకుమార్, టి. దుర్గారావు, ఎన్. ఏసుబాబు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతం కోసం కృషి చేయండి ..

దేవరకద్ర జులై 31 ప్రజా వీక్షణం

కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసము ప్రతి ఒక్కరు కూడా కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నది అని ఎమ్మెల్యే సోదరుడు భాస్కర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నియోజకవర్గ పరిధిలో చిన్న చింతకుంట మండల పరిధిలోని మద్దూరు, అల్లిపురం, గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే సోదరుడు జి. భాస్కర్ రెడ్డి, సి సి కుంట మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ప్రతి కార్యకర్త చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, యూత్ అధ్యక్షులు రంజిత్ రెడ్డి, ఎస్ఎస్ఎల్ అధ్యక్షులు నాగరాజ్, మహమూద్, వెంకటేష్, శేఖర్, ఈనాడు బాలరాజ్, భరత్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ ఉప సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా గాజుల ఝాన్సీవాణి పదవి విరమణ మహోత్సవం






బాపట్ల : జూలై 31 ( ప్రజా వీక్షణం )

33 సంవత్సరాల పాటు అధ్యాపకురాలుగా సేవలు అందించి శుక్రవారం పదవి విరమణ చేస్తున్న తెలుగుదేశం పార్టీ బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గోపికృష్ణ సతీమణి గాజుల ఝాన్సీవాణి పదవి విరమణ మహోత్సవం నెల్లూరు జిల్లా గూడూరు పట్టణంలోని ఎస్ కె ఆర్ కాన్వెంట్ డిగ్రీ కళాశాలలో అత్యంత వైభవంగా జరిగింది. ఈ పదవి విరమణ మహోత్సవంలో బాపట్ల పట్టణం నుండి అనేక మంది ఆప్తులు,బంధు మిత్రులు,సహచర ఉపాధ్యాయులు ,కళాశాలలోని విద్యార్థులు,సిబ్బంది,తెలుగుదేశం పార్టీ బాపట్ల పట్టణ అధ్యక్షులు మందపాటీ ఆంద్రేయ ,టీడీపీ నాయకులు కర్పూరపు రామారావు ,జిట్టా శ్రీనివాసరావు ,కర్లపాలెం మండల టీడీపీ అధ్యక్షులు షేక్.బాజీ, మద్దాల ముసలయ్య,తోట నవీన్,తాత తిరుమల రావు ( చిన బాబు ),పెద్ది సుబ్రహ్మణ్యం,పెద్ది హరి,గంటా రాములు,షాలేం రాజు,కొట్ర రమేష్,మన్నెం సురేష్ తదితరులు పాల్గొని,గాజుల ఝాన్సీవాణిని ఘనంగా సన్మానించారు.

# సేవారత్న యాళ్ళ వెంకటేశ్వరమ్మ పదవీ విరమణ :

## కైకలూరు నియోజకవర్గంలో ఘన సన్మాన మహోత్సవం

ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం జులై 31(ప్రజా వీక్షణం)

కలిదిండి మండలం సానరుద్రవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో ప్రధానోపాధ్యాయురాలిగా సుదీర్ఘ కాలం పాటు నిస్వార్థ సేవలందించిన యాళ్ళ వెంకటేశ్వరమ్మ నేడు (జూలై 31, 2026) ఉద్యోగ విరమణ పొందారు. కొండూరు గ్రామానికి చెందిన పండు వసంతరావు ధర్మపత్ని, రాచపట్నం గ్రామానికి చెందిన వెంకటేశ్వరమ్మ పదవీ విరమణ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ఆత్మీయ అభినందన మరియు సన్మాన మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక వేడుకకు వెంకటేశ్వరమ్మ సాదర ఆహ్వానం మేరకు పలువురు ప్రముఖ రాజకీయ, సామాజిక నాయకులు విచ్చేసి, పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపి వెంకటేశ్వరమ్మని మరియు పండు వసంతరావుని ఘనంగా సన్మానించారు .కూటమి నాయకులు జక్కుల విజయ్ కుమార్ (టీడీపీ రాష్ట్ర దళిత నాయకు లు) అలాగే కట్టా రాఘవులు (టీడీపీ రాష్ట్ర బీసీ నాయకు లు), కట్టా గోపి (టీడీపీ సీనియర్ నాయకులు మరియు బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు, బొండాడ జయ ప్రభాకర్ (బిజెపి) మాస్టర్ నాయకులు పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ "ప్రేమ, ఓపిక, క్రమశిక్షణ, పట్టుదలతో విద్యార్థులలో విద్యపట్ల ఆసక్తిని పెంపొందిస్తూ, ఎందరో విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేరేలా తీర్చిదిద్దిన



ఆదర్శ ఉపాధ్యాయురాలు శ్రీమతి వెంకటేశ్వరమ్మ వృత్తి పట్ల ఆమెకు ఉండే అంకితభావం, నిబద్ధత ఎందరో భావి తరాల ఉపాధ్యాయులకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకం."అని నాయకులు కొనియాడారు. అలాగే ఉద్యోగ బాధ్యతల నుండి విరమణ పొందిన ఆమె శేషజీవితం ఆయురారోగ్యాలతో, కుటుంబ సభ్యుల మధ్య ప్రశాంతంగా మరియు సంతోషంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ ప్రముఖులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రధానోపాధ్యాయురాలి సేవలను స్మరించుకుంటూ ఘనంగా వీడ్కోలు పలికారు.

# 5న కౌకుంట్ల మండల కేంద్రంలో సర్వసభ సమావేశం..

దేవరకద్ర జులై 31 ప్రజా వీక్షణం

నియోజకవర్గ పరిధిలో కౌకుంట్ల మండల కేంద్రంలో వచ్చేనెల 5న రైతు వేదిక భవనం నందు మండల సర్వసభ సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో శివప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే పాల్గొంటారని ఆయన తెలిపారు. వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు వివిధ శాఖలకు చెందిన అధికారులు తప్పక ఈ సమావేశానికి హాజరు కావాలని ఆయన కోరారు.

# బస్ స్టాప్ లేక ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు..

దేవరకద్ర జులై 31 ప్రజా వి క్షణం

దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో పాత బస్టాండు కొత్త బస్టాండ్ వద్ద ప్రయాణికులకు బస్ స్టాప్ లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఫ్లైఓవర్ బ్రిడ్జి వల్ల అటు ఇటు ప్రయాణికులు రోడ్లపైనే బస్సుల కోసము వేచి ఉండవలసి వస్తుంది. వాన వచ్చినా కూడా ఎండ ఉన్నా కూడా ప్రయాణికులు బస్సుల కోసము రోడ్లపై పడిగాపులు కావాల్సి వస్తుంది. కనీసం వారికి బస్టాప్ లేకపోవడం వల్ల అలాగే మరుగుదొడ్లు కూడా లేక నాన్న అవస్థలు పడుతున్నారు. ఈ విషయాన్ని అధికారులకు నాయకులకు ఎన్నిసార్లు చెప్పినా కూడా ఎవరు పట్టించుకోవడంలేదని ప్రయాణికులు ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు శ్రద్ధ తీసుకొని అటు ఇటు ప్రయాణికుల కోసం బస్ స్టాప్ లు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం: ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

నందిగామ, జూలై 31 (ప్రజా వీక్షణం):

ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణంలో ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి తక్షణ పరిష్కారం చూపించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. నందిగామ పట్టణం 1వ వార్డు అనాసాగరంలో నిర్వహించిన 'ప్రజా దర్బారు' కార్యక్రమంలో ఆమె అధికారులు, కూటమి నేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలను స్వయంగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి, ప్రతి సమస్యను ప్రాధాన్యతతో పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని ఆమె ఆదేశించారు. ప్రజలకు అందుబాటు లో ఉండే పాలన అందించడంతో పాటు, సమస్యల పరిష్కారంలో అధికారులు వేగంగా స్పందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నందిగామ నియోజకవర్గంలో సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, అభివృద్ధి పనులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. సంక్షేమం అందిస్తూ, అభివృద్ధి చేస్తూ నందిగామ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్నామని ఎమ్మెల్యే



స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రజా దర్బారులు నిర్వహిస్తున్నామని, ప్రజల ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా నందిగామను మరింత అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, వివిధ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు, కూటమి నేతలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రమాదాలకు నిలయంగా మారిన ఫ్లైఓవర్ బ్రిడ్జి..

దేవరకద్ర జులై 31 ప్రజా వీక్షణం

దేవరకద్ర నియోజకవర్గం లో ఫ్లై ఓవర్ బ్రిడ్జి ప్రమాదాలకు పూర్తిగా నిలియంగా మారిపోయినది. అటు, ఇటు, స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం వల్ల వానహ దారులు అనేక ప్రమాదాలకు గురి అవుతున్నారు. ప్రతి బుధవారం సంత రోజు బ్రిడ్జి వద్ద ట్రాఫిక్ ఫుల్ జామ్ గా ఉంటుందని వాహనాల రద్దీ కూడా ఎక్కువగా ఉండటం వల్ల అక్కడ పోలీసును ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఇటీవల ఫ్లైఓవర్ బ్రిడ్జిపై అనేక ప్రమాదాలు జరిగాయని వాహనదారులు అంటున్నారు. ఆర్ అండ్ బి అధికారులు ఇప్పటికైనా శ్రద్ధ తీసుకొని ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు గాను ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద అటూ ఇటూ స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని ప్రజలు వాహనదారులు కోరుతున్నారు.



# కృష్ణ వెన్నెల మహిళా సొసైటీ ఆధ్వర్యంలో హెచ్ఐవి/ఎయిడ్స్ మరియు చట్టాలపై అవగాహన సదస్సు

## నందిగామలో ఉత్సాహంగా సాగిన అవగాహన కార్యక్రమం.

## సైబర్ నేరాలు, పోక్సో చట్టాలపై అవగాహన కల్పించిన ఎస్ ఐ మహతి.

## హెచ్ఐవి బాధితుల హక్కులు, 2017 చట్టంపై వివరించిన లాయర్ ప్రవీణ.

## 7 మండలాల్లో ఉచిత పరీక్షలు, అవగాహన కార్యక్రమాలు

నందిగామ, జూలై 31 (ప్రజా వీక్షణం):

కృష్ణ వెన్నెల మహిళా సొసైటీ ఆధ్వర్యంలో మహిళలకు హెచ్ఐవి/ఎయిడ్స్ మరియు చట్టాలపై అవగాహన కల్పించే ప్రత్యేక కార్యక్రమం నందిగామలో ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న నందిగామ ఎస్ ఐ మహతి మాట్లాడుతూ... సమాజంలో ప్రతి ఒక్కరూ హెచ్ఐవి/ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ, పోక్సో చట్టం పరిధి, దాని ప్రాముఖ్యతను వివరించారు. న్యాయవాది ప్రవీణ మాట్లాడుతూ... హెచ్ఐవి ఎయిడ్స్ బాధితుల సంక్షేమం మరియు వారి హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన 2017 చట్టం, దానిలోని కీలక అంశాలపై సమగ్రంగా వివరించారు. ఐసీటీసీ కౌన్సెలర్ సుమన్ మాట్లాడుతూ... హెచ్ఐవి ఎయిడ్స్ ఏ విధంగా వ్యాపిస్తుంది అది రాకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు ఏమిటి? మరియు ఒకవేళ వ్యాధి బారిన పడితే ఎలాంటి మానసిక ధైర్యంతో, ఎలాంటి వైద్య జాగ్రత్తలు తీసుకోవాలో స్పష్టంగా





తెలిపారు. కృష్ణ వెన్నెల మహిళా సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ షీబా మాట్లాడుతూ... తమ సంస్థ ఆధ్వర్యంలో 7 మండలాల్లో హెచ్ఐవి/ఎయిడ్స్‌పై నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు బాధితులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు కూడా చేయిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ కమిషన్ నేషనల్ ప్రోగ్రామ్ ప్రెసిడెంట్ అండ్ డైరెక్టర్ అర్చన, కృష్ణ వెన్నెల మహిళా సొసైటీ ప్రాజెక్ట్ మేనేజర్ ప్రణయ్ రాయ్ మరియు సంస్థ సిబ్బంది, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కోయిల్ సాగర్ ప్రాజెక్టులో 11 అడుగుల వద్ద నీటిమట్టం..

దేవరకద్ర జులై 31 ప్రజావిక్షణం

ఉమ్మడి పాలమూరు జిల్లాలో మధ్యతరహా భారీ ప్రాజెక్టు అయిన కోయిల్ సాగర్ ప్రాజెక్టు వద్ద శుక్రవారం నాటికి 11 అడుగుల వద్ద నీటిమట్టం ఉన్నదని ప్రాజెక్టు అధికారులు తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జూరాల బ్యాక్ వాటర్ నుంచి కాల్వ ద్వారా కోయిలమ్మ ప్రాజెక్టు లోకి నీరు రావడం జరిగిందని అధికారులు తెలిపారు. ఇంకా వర్షాలు సమృద్ధిగా కురిస్తే ప్రాజెక్టులోకి మరింత నీరు వచ్చే అవకాశం ఉన్నదని అధికారులు అన్నారు.



# విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేసిన రజని

బాపట్ల : జూలై 31 ( ప్రజా వీక్షణం )

బాపట్ల పట్టణంలోని దరివాదకొత్తపాలెంలో ఉన్న మునిసిపల్ ప్రాథమిక పాఠశాల లోని విద్యార్థులకు సమాజ సేవకురాలు బండ్రెడ్డి రజని నోటు పుస్తకాలు, పెన్నులు, స్కెల్స్ మరియు అల్పాహారంను అందజేశారు. ఈ సందర్భంగా రజని మాట్లాడుతూ...నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులని, కాబట్టి మంచిగా చదువుకుని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. వానాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర ప్రగతికి బాటలు : భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ శంకుస్థాపన/ప్రారంభం హర్షణీయం!

## బిజెపి నాయకులు, ఏ ఎం సీ వైస్ చైర్మన్ కొండేపాటి రామకృష్ణ

**పోలవరం జులై 31(ప్రజా వీక్షణం)**



ఉత్తరాంధ్ర రూపురేఖలను సమూలంగా మార్చివేస్తూ, మన ఆంధ్రప్రదేశ్ కీర్తి ప్రతిష్టలను అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టేలా భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభం కానుండటం శుభపరిణామమని ఏలూరు జిల్లా, పోలవరం నియోజకవర్గం బుట్టాయిగూడెం మండలంలో స్థానిక బీజేపీ పార్టీ కార్యాలయంలో బిజెపి నాయకులు,ఏ ఎం సీ వైస్ చైర్మన్ కొండేపాటి రామకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ, "మన రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం తోడ్పాటునందిస్తున్న ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీకి ఉత్తరాంధ్ర ప్రజల తరఫున నా హృదయపూర్వక స్వాగతం మరియు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. విజనరీ లీడర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అలాగే ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు కృషి ఫలితంగానే ఈ ప్రాజెక్టు ఇంత వేగంగా సాకారమవుతోంది" అని అన్నారు. ఈ భారీ ప్రాజెక్టు కోసం సుమారు 2,200 ఎకరాల విలువైటన భూమిని అందించిన త్యాగధనులైన రైతన్నలకు ఆయన శతకోటి పాదాభివందనాలు తెలిపారు. సుమారు 4,750 కోట్ల అంచనా వ్యయంతో, 'ఎగిరే చేప' ఆకారంలో తీర్చిదిద్దుతున్న ఈ వరల్డ్ క్లాస్ ఎయిర్‌పోర్ట్‌లో అంతర్జాతీయ ఇమ్మిగ్రేషన్ చెక్ పోస్ట్ వసతి కూడా అందుబాటులోకి రానుందని చెప్పారు. ఏడాదికి దాదాపు 60 లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగించే సామర్థ్యంతో దీనిని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి రావడం వల్ల విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాల వేలాది మంది యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు లభించడమే కాకుండా, పారిశ్రామిక అభివృద్ధికి ఇది కేంద్రబిందువుగా మారనుందని ధీమా వ్యక్తం చేశారు. విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు గారికి ఘన నివాళిగా ఈ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని తీర్చిదిద్దడం మన కూటమి ప్రభుత్వం సాధించిన చారిత్రాత్మక విజయమని రామకృష్ణ పేర్కొన్నారు.

# తరతరాలకు విద్యాబుద్ధులు నేర్పిన గురువుకు అపూర్వ సన్మానం!

## వెలుగులమయం... వెలగలపల్లి పాఠశాలలో ఉపాధ్యాయురాలు మాణిక్యమ్మ పదవీ విరమణ సన్మాన సభ

**చింతలపూడి జులై 31(ప్రజా వీక్షణం):**


ప్రీ-ప్రైమరీ విద్యార్థుల నుంచి ఎన్నో తరాలకు విద్యాబుద్ధులు నేర్పుతూ, విద్యారంగానికి విశిష్ట సేవలందించిన చింతలపూడి మండలం వెలగలపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు మారుమూడి మాణిక్యమ్మ పదవీ విరమణ సన్మాన సభ అత్యంత ఘనంగా మరియు ఉద్విగ్నభరిత వాతావరణంలో జరిగింది. ఈ వేడుకకు చింతలపూడి శాసనసభ్యులుసొంగా రోషన్ కుమార్, వారి సతీమణితో కలిసి విచ్చేసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు మాణిక్యమ్మని ఘనంగా శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. తరతరాల విద్యార్థుల జీవితాల్లో చెరగని ముద్ర వేసిన వారి సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. విద్యారంగానికి వారు అందించిన అమూల్యమైన సేవలను ఈ సందర్భంగా ప్రత్యేకంగా స్మరించుకుంటూ ప్రశంసించారు. "ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన మాణిక్యమ్మ సేవలు భావితరాలకు ఆదర్శం. వారు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండిన ఆనందకరమైన పదవీ విరమణ జీవితాన్ని గడపాలని హృదయపూర్వకంగా ఆకాంక్షిస్తున్నాను." అని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వరూప రాణి, గ్రామ పెద్దలు, తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సన్మానంతరం అందరూ మాణిక్యమ్మకి ఘనంగా వీడ్కోలు పలుకుతూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.



# నామన వెంకట శివన్నారాయణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తిరువీధుల

**బాపట్ల : జూలై 31 ( ప్రజా వీక్షణం )**

జనసేన పార్టీ బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ జన్మదిన వేడుకలు శుక్రవారం బాపట్ల మండలం ముత్తయపాలెం వద్ద ఉన్న నగరవనంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు తిరువీధుల శంకర్ ప్రసాద్ మరియు మల్లికార్జున రెడ్డిలు పాల్గొని,నామన వెంకట శివన్నారాయణను శాలువా,పుష్ప గుచ్ఛంతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



# దేవరపల్లిలో వైయస్ జగన్ పర్యటనను జైత్రయాత్రలా విజయవంతం చేయాలి :...మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు

## రైతుల పక్షాన నిలిచేందుకే వైయస్ జగన్ దేవరపల్లి పర్యటన:..మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు

## పొగాకు సాగు సమస్యలు, ధరల పతనంపై రైతులతో నేరుగా ముఖాముఖి

## ఆగస్టు 5న తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లిలో భారీ బహిరంగ సభ

**ఏలూరు, జూలై 31 (ప్రజా వీక్షణం):**

పొగాకు సాగులో రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలు, పొగాకు ధరలు పడిపోవడం మరియు పంట కొనుగోళ్లలో జరుగుతున్న అవకతవకలపై రైతులతో నేరుగా సమావేశమై వారి గోడును వినేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దేవరపల్లికి రానున్నారు. ఈ నేపథ్యంలో ఆగస్టు 5వ తేదీన తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లికి ఆయన విచ్చేస్తున్నట్లు ఏలూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కైకలూరు మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు తెలిపారు. ఈ క్రమంలోనే ఆగస్టు 5న జరిగే దేవరపల్లి సభను పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కోరుతూ, చింతలపూడి నియోజకవర్గ ఇంచార్జ్ కంబం విజయ రాజు అధ్యక్షతన ఒక కీలక సమావేశం నిర్వహించారు. ఈ సభ ఏర్పాట్లు, రైతుల భాగస్వామ్యంపై ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ గుడివాడ అమర్నాథ్, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన వేణుగోపాల్, రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు జక్కంపూడి రాజా, ఏలూరు నియోజకవర్గం ఇంచార్జ్ మామిళ్ళపల్లి జయప్రకాష్, మరియు పోలవరం నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు కలిసి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు మాట్లాడుతూ, అన్నాదాతల సమస్యలపై పోరాడేందుకు వస్తున్న జననేత వైయస్ జగన్మోహన్ రెడ్డి దేవరపల్లి పర్యటనను జయప్రదం చేయడానికి రైతులు, పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.



# పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారులకు సీపీ శ్వేత ఘన సన్మానం

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జులై 31 (ప్రజా వీక్షణం న్యూస్)**

వరంగల్ పోలీస్ కమిషన రేట్‌లో పదవీ విరమణ చేసిన ఎస్ఐలు అలీం హుస్సేన్, సీతారాములు, ఏఆర్ ఏఎస్ఐ వెంకన్న, హెడ్ కానిస్టేబుల్ నర్సింగం ను పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత ఐపీఎస్ ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అంద జేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, పదవీ విరమణ అనంతరం ఆరో గ్యంపై శ్రద్ధ పెట్టడంతో పాటు కుటుంబ సభ్యుల తో సమయం గడుపుతూ, ఏదో ఒక వ్యాపకాన్ని ఎంచుకోవాలని సూచించా రు. కార్యక్రమంలో అదన పు డీసీపీలు, పోలీస్ అధి కారులు, కుటుంబ సభ్యు లు పాల్గొన్నారు.



# కిట్స్ వరంగల్‌లో ఘనంగా అలమ్నై మీట్

## -- సిల్వర్ జూబ్లీ రీయూనియన్

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జులై 31 (ప్రజా వీక్షణం న్యూస్)**

కిట్స్ వరంగల్ క్యాంపస్‌లో "అలమ్నై మీట్ అండ్ సిల్వ ర్ జూబ్లీ బ్యాచ్ (క్లాస్ ఆఫ్ 2001) రీయూనియన్" ఘనంగా నిర్వహించారు. ప్రపంచంలోని వివిధ దేశా ల నుంచి 200 మందికి పైగా పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. ఈ సంద ర్భంగా పూర్వ విద్యార్థులు సంస్థ అభివృద్ధికి రూ. 2.7 కోట్ల ఆర్థిక సహకారం అందించినట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోకరెడ్డి తెలి పారు. పూర్వ విద్యార్థులు విద్యార్థులకు మార్గదర్శక త్వం, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పన లో కీలక పాత్ర పోషించాల ని నిర్వాహకులు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ప్రముఖ పూర్వ విద్యార్థు లు, అధ్యాపకులను ఘనంగా సన్మానించారు.




# ఎస్ఆర్ యూనివర్సిటీ లో 16 ఏళ్ల విద్యార్థి అదృశ్యం

## హసన్ పర్తి పోలీసుల గాలింపు

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జులై 31 (ప్రజా వీక్షణం న్యూస్)**



హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్ఆర్ యూని వర్సిటీలో చేరిన బీహార్‌కు చెందిన 16 ఏళ్ల విద్యార్థి మహ్మద్ ఎక్రమ్ హుస్సేన్ కనిపించకుండా పోవడం తో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసిదర్యాప్తు ప్రారంభించారు. పోలీసుల వివరాల ప్రకారం, బీహార్ రాష్ట్రంలోని సమస్తిపూర్ జిల్లాకు చెందిన మహ్మద్ ఎక్రమ్ హుస్సేన్ ఈ నెల 28న ఎస్ఆర్ యూనివర్సి టీ హాస్టల్‌లోని గది నంబర్ –-241లో చేరాడు. అయితే జూలై 29 నుంచి అతను కుటుంబ సభ్యుల ఫోన్ కాల్స్‌కు స్పందించకపోవ డంతో అనుమానం వ్యక్త మైంది. దీంతో కుటుంబ సభ్యులు హాస్టల్ వార్డెన్‌ను సంప్రదించగా, విద్యార్థి గదిలో లేడని గుర్తించారు. ఈ ఘటనపై బాధితుడి బావ సాద్ అహ్మద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హసన్ పర్తి పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి, విద్యా ర్థి ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. పోలీ సులు తెలిపిన విద్యార్థి వివరాల ప్రకారం.. మహ్మద్ ఎక్రమ్ హుస్సేన్ వయస్సు 16 సంవత్సరాలు. ఎత్తు సుమారు 5 అడుగుల 8 అంగుళాలు, తెల్లని ఛాయ సన్నని శరీరాకృతి కలిగి ఉన్నాడు. విద్యార్థి ఆచూకీ తెలిసిన వారు వెంటనే హసన్‌పర్తి పోలీసులను సంప్రదించాలని పోలీసులు కోరారు. సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:ఇన్‌స్పెక్టర్: 8712685124 ఎస్‌హెచ్‌ఓ (లా&ఆర్డర్): 8712685015 సబ్ ఇన్‌స్పెక్టర్ (క్రైమ్): 8712685097, 8712685098

# జీపీడీపీ ప్రణాళికలు పటిష్టంగా రూపొందించాలి

## కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జులై 31 (ప్రజా వీక్షణం న్యూస్)**

2026--27 ఆర్థిక సంవత్స రానికి గ్రామ, మండల, జిల్లా పంచాయతీ అభివృ ద్ధి ప్రణాళికలు సమగ్రంగా రూపొందించి గడువులోగా సమర్పించాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో మాట్లాడు తూ అన్ని శాఖలు తమ కార్యాచరణ ప్రణాళికలు, పథకాలు, నిధుల వివరాల ను జీపీడీపీలో పొందుపర చాలని సూచించారు. గ్రామ సభల్లో పాల్గొని ప్రజల అవసరాలకు అను గుణంగా శాఖల సమన్వ యంతో అభివృద్ధి ప్రణాళి కలు సిద్ధం చేయాలని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు ఎన్. రవి, శేషాద్రి, డీఆర్వో శ్రీనివాస్ తదితర అధి కారులు పాల్గొన్నారు.



ప్రజావీక్షణం
దినపత్రిక

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

## కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జులై 31 (ప్రజా వీక్షణం న్యూస్)**

ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందు కు అన్ని శాఖలు సమన్వ యంతో పకడ్బందీఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఆదే శించారు. కలెక్టరేట్‌లో జరి గిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ వేదిక, పరే డ్, సాంస్కృతిక కార్యక్ర మాలు, తాగునీరు, పారి శుద్ధ్యం, వైద్య, భద్రత, ట్రాఫిక్ ఏర్పాట్లను లోపం లేకుండా పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రతిబింబించే లా వివిధ శాఖలు ఆకర్షణీ యమైన శకటాలు అవగా హన స్టాల్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. సమావేశంలో జీడబ్ల్యూ ఎంసీ కమిషనర్ వెంకన్న, అదనపు కలెక్టర్లు రవి, శేషాద్రి తదితర అధి కారులు పాల్గొన్నారు.




# ఆగస్టు 1--7 వరకు తల్లిపాల వారోత్సవాలు

## డీఎంహెచ్‌వో డాక్టర్ అప్పయ్య

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జులై 31 (ప్రజా వీక్షణం న్యూస్)**




ఆగస్టు 1 నుంచి 7 వరకు ప్రపంచ తల్లిపాల వారోత్స వాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తు న్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అప్ప య్య తెలిపారు. పుట్టిన బిడ్డకు మొదటి ఆరు నెల లు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, తొలి రోజుల్లో వచ్చే ముర్రుపాలు (కొలస్ట్రం) శిశువుకు రోగ నిరోధక శక్తిని పెంచి ఆరో గ్యంగా ఎదగడానికి ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. ఏడో నెల నుంచి తల్లిపాలతో పాటు వయ స్సు కు అనుగుణంగా ఆహారం అందించాలని సూచించారు. తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోష కాహారం కావడంతో పాటు అనేక వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయని డీఎంహెచ్‌వో పేర్కొన్నారు.

# బాపట్ల రెడ్ క్రాస్ భవనంలో ఉచిత హోమియో వైద్య శిబిరం

**బాపట్ల : జూలై 31 ( ప్రజా వీక్షణం )**

శుక్రవారం ఉదయం బాపట్ల జిల్లాలోని రెడ్ క్రాస్ సొసైటీ భవనంనందు ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ వారి సౌజన్యంతో ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ఉప్పుటూరు మరియు జిల్లేలమూడి ప్రభుత్వ హోమియో వైద్యులు డాక్టర్ దాసరి చంద్రశేఖర్, డాక్టర్ ఐనాపురపు భువనేశ్వరి శిబిరానికి వచ్చిన రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అనంతరం ఉచిత ప్రభుత్వ హోమియో మందులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ సాధారణ ఓ.పి సేవలతో పాటు రెడ్ క్రాస్ సొసైటీ భవనం నందు ప్రత్యేక హోమియో ఓ.పి.సేవలు అందుబాటులోకి తీసుకొస్తున్నామని,దీనిలో భాగంగా వచ్చే శుక్రవారం ఈ ఉచిత హోమియో వైద్య శిబిరం నందు నెలసరి సమస్యలు, అధిక రక్తస్రావం,తెల్లబట్ట, గర్భాశయంలో గడ్డలు (ఫైబ్రాయిడ్స్),రొమ్ములో గడ్డలు,అండాశయంలో నీటి బుడగలు,అబార్షన్స్,అన్ని రకాల గర్భిణీ సమస్యలు, సంతానలేమి వంటి గైనకాలజీ వైద్య సేవల విభాగంలో డాక్టర్ ఐనాపురపు భువనేశ్వరి మరియు ఎదుగుదల లోపాలు, బుద్ధిమాంద్యం,అతిగా ప్రవర్తించడం, ఆటిజం,మట్టి,బలపం,బియ్యం తినడం,మాటలు,నడక,పళ్ళు ఆలస్యంగా రావటం,నిద్రలో పక్క తడపటం,మతిమరుపు, పాలు పడక పోవటం,అజీర్తి, వాంతులు,విరోచనాలు, మలబద్ధకం,మొలలు, ఆస్తమా,నిమ్ము, జలుబు, జ్వరం,ఎలర్జీలు, ఎడినాయిడ్స్,టాన్సిల్స్ వంటి వివిధ రకాల చిన్నపిల్లల వైద్య సేవల విభాగంలో జిల్లా ఆయుష్ ఆటిజం సెల్ నోడల్ అధికారి డాక్టర్ దాసరి చంద్రశేఖర్,వీటితో పాటు ఎక్కడా తగ్గని మొండి వ్యాధులకు అత్యుత్తమైన ప్రభుత్వ హోమియో వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని,కావున బాపట్ల పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు ఈ ఉచిత హోమియో వైద్య శిబిర సేవలను వినియోగించుకొని,సంపూర్ణ ఆరోగ్యవంతులుగా మారాలని కోరారు.ఈ కార్యక్ర మంలో బాపట్ల రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్మన్ నారాయణ బట్టు,రెడ్ క్రాస్ బృందం సభ్యులు నవనీతం, లావణ్య,రాజేష్,సిఫోరా, జాషువా,ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.



# బుల్లెట్ రైలు హై స్పీడ్ ట్రైన్ రూటును పునః పరిశీలించాలి..

## సీఎంకు లేక పంపిన టిపిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి..

**దేవరకద్ర జులై 31 ప్రజా వీక్షణం**



ఎంతో ప్రతిష్టాత్మకంగా తెలంగాణకు కేటాయించబడ్డ బుల్లెట్ రైలు రూటుకు సంబంధించి పునర్ పరిశీలించాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసిసి అధికార ప్రతినిధి గాలి హర్షవర్ధన్ రెడ్డి, శుక్రవారం రాష్ట్ర తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఒక బహిరంగ లేక ద్వారా విజ్ఞప్తి చేశారు. శంషాబాద్ నుంచి బయలుదేరు బుల్లెట్ రైలు షాద్నగర్ జడ్చర్ల మహబూబ్నగర్ దేవరకద్ర ఆత్మకూర్ శ్రీరామ్ నగర్ మదనాపురం గద్వాల్ అలంపూర్ కర్నూల్ మీదుగా బెంగళూరు వెళ్తే అత్యధికంగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కూడా కవర్ అవుతుందని ఆయన అన్నారు. షాద్నగర్ బిజినెస్ సెంటర్ మరియు అటు పరిగి వికారాబాద్ లకు టచ్ అవుతుంది. జడ్చర్ల మరో వాణిజ్య కేంద్రం దీని ద్వారా కల్వకుర్తి నాగర్ కర్నూల్ కు మార్గం మహబూబ్నగర్ ఉమ్మడి జిల్లా కేంద్రం, ఇక దేవరకద్ర నుండి మన్నెంకొండ కురుమూర్తి మక్తల్ నారాయణపేట పట్టణాలకు అణువుగా శ్రీరామ్ నగర్ ఆత్మకూర్ జూరాల కొత్తకోట లకు అణువుగా గద్వాల జోగులాంబ చీరాలకు మరియు జోగులాంబ అమ్మవారి దర్శనాలకు అనువుగా ఉంటుందని ఆయన అన్నారు. జిల్లా ముద్దుబిడ్డగా బుల్లెట్ రైలు మార్గాన్ని వీలైతే మార్చగలరని తాను కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ అల్జైన్ మెంట్ క్యాబినెట్లో ఆమోదం పొందిన తర్వాత ఉమ్మడి జిల్లాలోని మేధావులు విద్యార్థులు విద్యావేత్తలు ఉద్యోగులు సీనియర్ సిటిజెన్లు మరియు అత్యధిక శాతం ప్రజలు ఈ రూటు మారిస్తే బాగుంటుందని చర్చించుకుంటున్నారు. తాను నిత్యం ప్రజలలో తిరుగుతున్న వ్యక్తిగా అధికార పార్టీకి చెందిన అధికార ప్రతినిధిని అయినా నేను వారందరి చర్చను ఆకాంక్షను మీ దృష్టికి తీసుకొని వస్తున్నట్లు ఆయన తెలిపారు.

# అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

## సొసైటీ అధ్యక్షుడు పరిమి వెంకటకృష్ణ (సురేష్)

**తాడేపల్లిగూడెం ప్రతినిధి జులై 31 (ప్రజా వీక్షణం)**

అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావిస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని పెదతాడేపల్లి సహకార సంఘం అధ్యక్షుడు పరిమి వెంకటకృష్ణ (సురేష్) అన్నారు.తాడేపల్లిగూడెం మండలంలోని పెదతాడేపల్లి గ్రామంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తైన సందర్భంగా నిర్వహిస్తున్న ఇంటింటికీ అభివృద్ధి--సంక్షేమం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. సొసైటీ అధ్యక్షుడు పరిమి వెంకట కృష్ణ, గ్రామ మాజీ సర్పంచ్ పోతుల అన్నవరం నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు పరిమి వెంకట కృష్ణ (సురేష్) మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ అన్ని వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని చెప్పారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రజలకు వివరించడం ప్రతి కార్యకర్త బాధ్యత అని వివరించారు. గ్రామ మాజీ సర్పంచ్ పోతుల అన్నవరం మాట్లాడుతూ గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో రాష్ట్రం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొందని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పారదర్శక పాలనతో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు తీసుకెళ్తోందని అన్నారు. ప్రజల సంక్షేమంతో పాటు గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ అత్తింటి సోమశేఖర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



# ఇంటిలిజెన్స్ బ్యూరో ఆఫీసర్ హత్య కేసు

**న్యూఢిల్లీ,జూలై31( ప్రజా వీక్షణం ):**

ఇంటెలిజెన్స్ బ్యూరో ఆఫీసర్ అంకిత్ శర్మ హత్య కేసులో ఆప్ మాజీ నేత తాహిర్ హుస్సేన్‌కు ఢిల్లీ కోర్టు యావజ్జీవ కారాగార శిక్షను విధించింది. 2020 నాటి ఢిల్లీ అల్లర్లలో అంకిత్ శర్మ హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ కేసు అత్యంత అరుదైనదని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. అత్యంత క్రూరంగా ఈ హత్య జరిగిందని వ్యాఖ్యానించింది. హత్య తరువాత కూడా మృతుడిపై ద్వేషం తగ్గలేదని నేరం తీరు చూస్తుంటే అనిపిస్తోందని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. మృతదేహాన్ని ఈడ్చుకుంట తీసుకెళ్లి నాలాలో పడేశారని కోర్టు పేర్కొంది. అయితే, మూకదాడిలో భాగంగా ఈ హత్య జరగడం, ఘటన సమయంలో ప్రచారంలో ఉన్న తప్పుడు సమాచారం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ శిక్ష ఖరారు చేసినట్లు కోర్టు పేర్కొంది. నాటి అల్లర్లల్లో కొందరు అంకిత్ శర్మపై కత్తులు, రాడ్లు, రాళ్లతో దాడి చేసి హత్య చేశారు. అనంతరం మృతదేహాన్ని నాలాలో పడేశారు. మరుసటి రోజు ఉదయం మృతదేహం లభించింది. శరీరంపై 54 కత్తి పోట్లు ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. ఈ దాడిలో తాహిర్ కూడా ఉన్నట్టు దర్యాప్తులో తేలింది. కోర్టు తీర్పుపై తాహిర్ లాయర్ స్పందిస్తూ హైకోర్టులో అప్పీలు చేసుకుంటామని అన్నారు. తనకు న్యాయం కొంత ఆలస్యంగానైనా దక్కుతుందన్న నమ్మకం ఉందని తాహిర్ తెలిపాడు. ఢిల్లీ న్యాయశాఖ మంత్రి కపిల్ మిశ్రా కూడా ఈ తీర్పుపై స్పందిస్తూ తాహిర్‌కు యావజ్జీవం ఖరారు కావడంతో న్యాయం దక్కే దిశగా తొలి అడుగు పడిందని అన్నారు. అంకిత్ హత్య జరిగిన తీరు చూస్తే నిందితులకే మరణ శిక్షే తగినదని అభిప్రాయపడ్డారు. తాహిర్‌కు హైకోర్టులో మరణ శిక్ష పడుతుందని ఆశిస్తున్నట్టు తెలిపారు.

# ఉత్తమ అధికారి రామ్ ప్రసాద్

## ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

**తాడేపల్లిగూడెం ప్రతినిధి జులై 31 (ప్రజా వీక్షణం)**

ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చటంలో ప్రభుత్వ అధికారుల పాత్ర ఎంతో కీలకమైందని, ఎంపీడీవో రాంప్రసాద్ వంటి ఉత్తమ అధికారులను ప్రభుత్వ ఉద్యోగులు ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ సూచించారు. పెంటపాడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.వి.వి.ఎస్ రామ్ ప్రసాద్ పదవీ విరమణ సన్మాన కార్యక్రమాన్ని ఎంపీపీ కట్టుబోయిన వెంకటలక్ష్మి అధ్యక్షతన శుక్రవారం పెంటపాడు మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ రామ్ ప్రసాద్ ఎంతో సహనంతో, అంకితభావంతో సమర్ధవంతంగా ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి, ప్రజల అభిమానం పొందారని కొనియాడారు. అనంతరం రామ్ ప్రసాద్ దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు కూటమి నాయకులు పాల్గొన్నారు.



# నేడు భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవం... ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక మైలురాయి:

## - ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త నాంది!

## ఎస్టీ మోర్చా బిజెపి రాష్ట్ర కార్యదర్శి వంకా కాంచనమాల

**బుట్టాయిగూడెం జులై 31(ప్రజా వీక్షణం)**



ఈ రోజు అనగా ఆగస్టు 1వ తేదీన జరగనున్న భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవం మన ప్రాంత అభివృద్ధిలో ఒక చారిత్రాత్మక మైలురాయి గా నిలుస్తుందని బిజెపి నాయకురాలు, ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి వంకా కాంచనమాల తెలిపారు. శుక్రవారం బుట్టాయిగూడెం మండల బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావే శంలో ఆమె మాట్లాడారు. ఈ ఘనమైన కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమ ంత్రి నారా చంద్రబాబు నాయు డు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్‌లతో పాటు ముఖ్య అతిథులకు, విశిష్ట అతిథులకు, సోదర సోదరీమణులకు నా హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నానని అన్నారు.ఈ విమానాశ్రయం ప్రారంభం కేవలం అభివృద్ధి కోసమే కాకుండా ఒక కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుందని కొనియాడారు. ఎంతోమంది ఉత్తరాంధ్ర ప్రజల కలను సాకారం చేస్తూ, వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మన రాష్ట్రంలో ఉన్న టూరిజం, పెట్టుబడులు, వాణిజ్య రంగాల్లో ఈ ఎయిర్‌పోర్ట్ అత్యంత కీలక భూమిక పోషిస్తుందని, ప్రపంచాన్ని మన ప్రాంతంతో కలిపే అంశంగా నిలుస్తుందని చెప్పారు. ఈ చారిత్రాత్మక ప్రాజెక్టును సాకారం చేయడానికి నిరంతరం కృషి చేస్తున్న కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం మరియు రాత్రింబవళ్లు శ్రమించిన కార్మికులకు ఆమె హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# నకిలీ నంబర్ ప్లేట్లపై ఉక్కుపాదం

## విస్తృతంగా తనిఖీలు చేపట్టిన ట్రాఫిక్ పోలీసులు

**హైదరాబాద్,జూలై31( ప్రజా వీక్షణం ):**

హైదరాబాద్ నగరంలో వాహనాల నకిలీ నంబర్ ప్లేట్లపై ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. గత వారం రోజులుగా పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో నకిలీ నంబర్ ప్లేట్లు వినియోగిస్తున్న ఆరుగురిపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. సుల్తాన్‌బజార్, మెహదీపట్నం, బహదూర్‌పురాతోపాటు పెద్దపల్లి, మేడిపల్లి, కట్టంగూర్ ప్రాంతాల్లో ఈ కేసులు నమోదు చేశారు. అలాగే ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన పలు వాహనాలను పోలీసులు సీజ్ చేశారు. ప్రభుత్వం ఆమోదించిన హెచ్‌ఎస్‌ఆర్‌పీ నంబర్ ప్లేట్లు మాత్రమే చెల్లుబాటు అవుతాయని ఈ సందర్భంగా పోలీసులు సూచించారు. ఊహాతీఖ కాకుండా ఇతర నంబర్ ప్లేట్లు వాడితే మాత్రం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వాహనదారులను హెచ్చరించారు. నంబర్ ప్లేట్లపై స్టిక్కర్లు, డిజైన్లతోపాటు అంకెల మార్చడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. నకిలీ నంబర్ ప్లేట్లు వాడితే వాహనం సీజ్‌తో పాటు క్రిమినల్ కేసు నమోదు చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. చలానాల నుంచి తప్పించుకునేందుకు కొంతమంది వాహనదారులు నంబర్ ప్లేట్లు మారుస్తున్నారని ట్రాఫిక్ పోలీసులు తనిఖీల్లో గుర్తించారు. ఈ నేపథ్యంలో 'జీరో టాలరెన్స్' విధానంతో ముందుకు వెళ్తున్నట్లు ఈ సందర్భంగా హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు వెల్లడించారు.

## భోగాపురానికి ఎయిరిండియా షెడ్యూల్ ప్రకటన

**అమరావతి,జులై 31( ప్రజా వీక్షణం ):**

ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ప్రారంభించనున్న భోగాపురం ఎయిర్‌పోర్టులో ఆగస్టు 17 నుంచి విమానాల రాకపోకలు మొదలవుతాయి. ఈ నేపథ్యంలో ఎయిరిండియా అక్టోబర్ 24 వరకు ఫ్లైట్ షెడ్యూల్‌ను ప్రకటించింది. హైదరాబాద్-భోగాపురం మధ్య రోజుకు 5 సర్వీసులు, బెంగళూరు-భోగాపురం మధ్య రోజుకు రెండు సర్వీసులతో పాటు, ఆది, శుక్రవారాలు మినహా మిగిలిన 5 రోజులు మరో సర్వీసును నడుపుతామన్నారు. విజయవాడ-భోగాపురం మధ్య రోజుకు 4 సర్వీసులు నడపనున్నట్లు ఎయిరిండియా తెలిపింది.

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com

# విద్యార్థుల ముసుగులో అసాంఘీకశక్తుల దాడి

## మీ నిరసనలు సరే..మా సంగతేంటి?- దాడిలో గాయపడ్డ పోలీస్ కుటుంబాల ఆందోళన

### తమకు న్యాయం చేయాలని పలువురు డిమాండ్

న్యూఢిల్లీ,జులై31( ప్రజా వీక్షణం ):

జంతర్‌మంతర్ వద్ద ఇటీవల జరిగిన నిరసనల సందర్భంగా గాయపడిన ఢిల్లీ పోలీసు సిబ్బంది కుటుంబాలు న్యాయం కోసం డిమాండ్ చేశాయి. విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై ఆందోళనకారులు.. రాళ్లురువ్వడం సహా చెప్పులతో దాడి చేశారని ఆరోపిస్తూ శుక్రవారం మీడియా ఎదుట బాధిత కుటుంబ సభ్యులు వాపోయారు. దేశ రాజధాని దిల్లీలో జరిగిన విద్యార్థుల ఆందోళనల సమయంలో ఎంతో మంది పోలీసులు గాయపడినా.. వారి గురించి ప్రజలకు పట్టట్లేదని ఆయా కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేశాయి. ఈ నిరసనల్లో గాయపడిన కొంతమంది పోలీసుల కుటుంబసభ్యులు శుక్రవారం మీడియా ముందుకొచ్చారు. నాటి సంఘటనలను గుర్తుచేసుకుంటూ తమకు కూడా న్యాయం జరగాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గాయపడిన ఓ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్(ఏసీపీ) కుమారుడు మాట్లాడుతూ తన తండ్రి ఎదుర్కొన్న పరిస్థితిని వివరిస్తూ కన్నీటి పర్యంత మయ్యారు. 'మా నాన్న యూనిఫాం రక్తంతో తడిసిపోయింది' అంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై దాడిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆందోళనల సమయంలో ఆయన తలకు తీవ్ర గాయమైందని, నాలుగు కుట్లు కూడా పడినట్టు చెప్పుకొచ్చారు. తన తండ్రిని ఆ పరిస్థితుల్లో చూసి తీవ్ర భయాందోళనకు గురయ్యానని వాపోయారు. నిరసనల సమయంలో గుంపులో కొందరు అసాంఘిక శక్తులు కలిసిపోయి మూకుమ్మడిగా రాళ్ల దాడికి దిగారని తన తండ్రి చెప్పినట్లు కుమారుడు వివరించారు. పోలీసులు స్పందించే అవకాశం లేకుండా వరుస దాడులు జరిగాయని కుటుంబ సభ్యులు ఆరోపించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది.. నిరసనకారుల దాడులకు గురయ్యారని, గాయపడిన వారికి న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ప్రజల రక్షణ కోసం పనిచేసే పోలీసులపై దాడులను సహించరాదని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. నేను దిల్లీ యూనివర్సిటీలో చదువుతున్నా. మా నాన్న 15 ఏళ్ల పాటు నేవీలో మెరైన్ కమాండోగా సేవలందించారు. ఇప్పుడు దిల్లీ పోలీసు విభాగంలో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నారు. విద్యార్థుల ఆందోళనల సమయంలో నాన్న ప్రధాన వేదిక అయిన జంతర్ మంతర్ వద్ద విధులు నిర్వహించారు. ప్రతి రాత్రి ఇంటికి వచ్చిన తర్వాత.. నిరసనల గురించి మాకు చెప్పేవారు. విద్యార్థుల ముసుగులో కొంతమంది సంఘ విద్రోహ శక్తులు ఆందోళనల్లో చేరారని అన్నారు. ఆందోళనల సమయంలో మా నాన్నను కొంతమంది లాగి.. మూక దాడికి యత్నించారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ఆయనను ఆసుపత్రికి తరలించారు. దాదాపు నాలుగు గంటల పాటు నాన్న స్పృహలో లేరు. ఇంటికి తీసుకొచ్చేటప్పుడు ఆయన యూనిఫామ్ అంతా రక్తంతో తడిసిపోయింది. అలాంటి రోజు మా జీవితంలో ఎన్నడూ చూడలేదు. ఈ ఘటన తర్వాత నేను సోషల్ మీడియా తెరవగా.. మా నాన్ననే నేరస్థుడిగా నిందిస్తున్నారు. ఆయనపై దాడి చేసిన వారే.. న్యాయం కావాలంటూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అప్పుడే నిర్ణయించుకున్నా.. మాకూ న్యాయం జరగాల్సిందే. అందుకే గాయపడిన పోలీసుల కుటుంబాలతో కలిసి సుప్రీంలో పిటిషన్ వేశాం అని ఓ ఎస్సై కుమార్తె మీడియా ముందు తన ఆవేదనను పంచుకున్నారు. నా భర్త దిల్లీ పోలీసు విభాగంలో అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్. 33 ఏళ్లుగా పోలీసు శాఖలో ఉన్నారు. ఆందోళనల సమయంలో ఆయనపై కొంతమంది దాడికి పాల్పడ్డారు. రాళ్లు, చెప్పులు.. ఏది దొరికితే దాంతో కొట్టారని ఆయన చెప్పారు. రాళ్ల దాడికి ఆయన పెట్టుకున్న హెల్మెట్ విరిగిపోయింది. ఈ నిరసనల తర్వాత ఎక్కడ చూసినా.. ఆందోళనకారులను పోలీసులు కొట్టారనే వార్తలే కన్పిస్తున్నాయి. కానీ, నాణెళినికి మరోవైపు కూడా ఉంది. దాన్ని ఎవరూ పట్టించుకోవట్లేదు. ప్రజల కోసం సేవలందిస్తున్న వారి ఆవేదనను దేశమంతా వినాలని ఓ అసిస్టెంట్ ఎస్సై భార్య సీమా భావోద్వేగానికి గురయ్యారు. మా తాత బీఎస్ఎఫ్‌లో పని చేశారు. 1971 యుద్ధంలో పాల్గొన్నారు. ఆయన స్ఫూర్తితోనే నాన్న పోలీసు శాఖలో చేరి అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఆందోళనల సమయంలో బారికేడ్ల వద్ద విధులు నిర్వహిం చారు. ఉన్నట్టుండి తమపై ఆందోళనకారులు రాళ్లు విసిరారని నాన్న చెప్పారు. సీనియర్ అధికారులను రక్షించే క్రమంలో ఆయన తలకు తీవ్ర గాయమైంది. నాలుగు కుట్లు పడ్డాయ్. నేనూ విద్యార్థినే. విద్యార్థుల పట్ల నాన్న ఎప్పుడూ దురుసుగా ప్రవర్తించరు. ఈ నిరసనల్లో రౌడీలు, సంఘ విద్రోహ శక్తులు ఉన్నారని మరో పోలీసు కుమారుడు మీడియాకు తెలిపారు.

# అమెరికా మార్కెట్ చరిత్రలో

# మైక్రోసాఫ్ట్ రికార్డు

### 450 బిలియన్ డాలర్లు పెరిగిన మార్కెట్ విలువ

న్యూయార్క్,జులై31( ప్రజా వీక్షణం ):



అమెరికా మార్కెట్ చరిత్రలోనే మునుపెన్నడూ లేని ఒక అద్భుతమైన రికార్డు నమోదైంది. టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ ఏకంగా ఒక్క రోజులోనే తన మార్కెట్ విలువకు దాదాపు 450 బిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.39 లక్షల కోట్లు పెంచుకుని సరికొత్త చరిత్ర సృష్టించింది.వాల్ స్ట్రీట్ ట్రేడింగ్ చరిత్రలో ఏ ఒక్క నమోదిత కంపెనీ కూడా ఒక్క రోజు ఈ స్థాయిలో మార్కెట్ విలువను పెంచుకోలేదు. ఈ సంచలన ర్యాలీతో మైక్రోసాఫ్ట్.. ప్రముఖ ఏఐ చిప్‌మేకర్ 'ఎన్విడియా' ను వెనక్కి నెట్టి ప్రపంచంలోనే అత్యంత విలువైన పబ్లిక్ లిస్టెడ్ కంపెనీగా మళ్లీ తన స్థానాన్ని కైవసం చేసుకుంది. త్రైమాసిక ఆర్థిక ఫలితాల వెల్లడి తర్వాత మైక్రోసాఫ్ట్ షేర్లు ఒక్కసారిగా 9 శాతం పెరిగాయి. ఫలితంగా ఒక్క రోజులోనే పొందిన ఈ అదనపు మార్కెట్ విలువ, దక్షిణాఫ్రికా, వియత్నాం, టర్కీ వంటి దేశాల మొత్తం స్టాక్ మార్కెట్ విలువల కంటే చాలా పెద్దది కావడం విశేషం. ఈ చరిత్రాత్మక ర్యాలీ వెనుక ఉన్న ప్రధాన కారణం మైక్రోసాఫ్ట్‌కు చెందిన 'అజూర్' క్లౌడ్ బిజినెస్. విశ్లేషకులు ఊహించిన దానికంటే అజూర్ క్లౌడ్ ఆదాయం మెరుగైన వృద్ధిని కనబరిచింది. గత కొద్ది కాలంగా మైక్రోసాఫ్ట్ ఏఐ మౌలిక వసతులు, డేటా సెంటర్లు, చిప్‌లపై బిలియన్ల కొద్దీ డాలర్లను గుమ్మరిస్తోంది. ఈ భారీ పెట్టుబడులు నిజంగానే లాభాలను తెచ్చిపెడతాయా అనే సందేహాలకు ఈ ఆర్థిక ఫలితాలు స్పష్టమైన సానుకూల సమాధానాన్ని ఇచ్చాయి. రాబోయే త్రైమాసికంలో కూడా ఏఐ-ఆధారిత క్లౌడ్ సేవల డిమాండ్ బలంగా ఉంటుందని కంపెనీ వేసిన అంచనాలు నిజమయ్యాయి. గత కొన్ని నెలలుగా.. టెక్ కంపెనీలు ఏఐ కోసం చేస్తున్న ఖర్చులను తగ్గించుకుంటాయేమోనని ఇన్వెస్టర్లలో ఆందోళన నెలకొంది. అయితే మైక్రోసాఫ్ట్ సాధించిన ఈ విజయం ఆ అనుమానాలను పటాపంచలు చేసింది. కార్పొరేట్ ప్రపంచం ఏఐ సేవలకు భారీగా ఆర్డర్లు ఇస్తోందని, ఆ డిమాండ్‌ను అందుకోగల క్లౌడ్ సంస్థలకు ఇది బంగారు అవకాశమని నిరూపితమైంది. మైక్రోసాఫ్ట్ సాధించిన ఈ రికార్డు వృద్ధి.. ఎన్విడియా, అమెజాన్, ఆల్ఫాబెట్ (గూగుల్) వంటి ఇతర ఏఐ ఆధారిత దిగ్గజాలపై కూడా మార్కెట్ విశ్వాసాన్ని రెట్టింపు చేసింది.

# పివోకెలో పాక్ ఆర్మీ దాడులు

### తీవ్రంగా ఖండించిన భారత్

న్యూఢిల్లీ,జులై31( ప్రజా వీక్షణం ):

పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లో పాకిస్థాన్ ఆర్మీ దాడులపై భారత్ తీవ్ర స్థాయిలో స్పందించింది. పౌరులపై పాకిస్థాన్ అరాచకాలను భారత్ ఖండించింది. పీఓకేలో దాడులను అంతర్జాతీయ సమాజం పరిశీలించాలని విజ్ఞప్తి చేసింది. పాకిస్థాన్‌ను జవాబుదారీగా చేయాలని భారత్ పిలుపునిచ్చింది. స్థానిక మానవ హక్కుల సంఘాలు, జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ తెలిపిన వివరాల మేరకు.. జులై 27, 28 తేదీల్లో రావల్‌కోట్, మీర్‌పూర్, కోట్లి, ముజఫరాబాద్ సహా పలు ప్రాంతాల్లో ప్రజలు శాంతియుతంగా లాంగ్ మార్చ్ నిర్వహిస్తుండగా పాక్ ఆర్మీ విచక్షణారహితంగా కాల్పులు జరిపింది. ఈ కాల్పుల్లో 40 మందికి పైగా నిరసనకారులు ప్రాణాలు కోల్పోయారు. 100 మందికి పైగా గాయపడ్డారు. పాక్ ఆర్మీ వందలాది మందిని అక్రమంగా అరెస్ట్ చేసి జైళ్లకు తరలించింది. పాక్ సైన్యం తమ అరాచకాలను దాచడానికి స్థానిక ఆసుపత్రులు, వీధుల నుంచి అమాయక పౌరుల మృతదేహాలను బలవంతంగా ఎత్తుకెళ్లి మాయం చేస్తోందని జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ నేతలు ఆరోపిస్తున్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో సీబీఐ విస్తృత సోదాలు

హైదరాబాద్,జులై31( ప్రజా వీక్షణం ):

తెలుగు రాష్ట్రాల్లో సీబీఐ అధికారులు విస్తృత సోదాలు నిర్వహించారు. పది ప్రాంతాల్లో ఈ సోదాలు కొనసాగుతున్నాయి. ఎన్‌సీఎస్ షుగర్స్ లిమిటెడ్ కంపెనీతో పాటు డైరెక్టర్లకు సంబంధించిన పలు ప్రాంతాల్లోని ఆస్తులపై సోదాలు చేస్తున్నారు. చెన్నైలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ నుంచి రుణం తీర్చుకొని ఎన్సీఎస్ కంపెనీ నిర్వాహకులు ఎగ్గొట్టినట్లు అధికారులు తెలిపారు. రూ.105 కోట్ల రుణం తీసుకొని ఎన్సీఎస్ షుగర్ కంపెనీ తిరిగి చెల్లించలేదని సీబీఐ అధికారులు వెల్లడించారు. హైదరాబాద్, విజయనగరం, కాకినాడల్లోని పది ప్రాంతాల్లో ఏకకాలంలో ఈ సోదాలు జరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. నకిలీ పత్రాలను అసలైనవిగా బ్యాంకుకు సమర్పించి ఎన్సీఎస్ కంపెనీ నిర్వాహకులు రుణ సదుపాయాలు పొందారని తెలిపారు. ఈ తనిఖీల్లో కీలక పత్రాలు, డిజిటల్ ఆధారాలను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

# ఇంటిలిజెన్స్ బ్యూరో ఆఫీసర్ హత్య కేసు

### ఆప్ మాజీనేత

### తాహిర్ హుస్సేన్‌కు జీవితఖైదు

న్యూఢిల్లీ,జులై31( ప్రజా వీక్షణం ):

ఇంటెలిజెన్స్ బ్యూరో ఆఫీసర్ అంకిత్ శర్మ హత్య కేసులో ఆప్ మాజీ నేత తాహిర్ హుస్సేన్‌కు ఢిల్లీ కోర్టు యావజ్జీవ కారాగార శిక్షను విధించింది. 2020 నాటి ఢిల్లీ అల్లర్లలో అంకిత్ శర్మ హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ కేసు అత్యంత అరుదైనదని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. అత్యంత క్రూరంగా ఈ హత్య జరిగిందని వ్యాఖ్యానించింది. హత్య తరువాత కూడా మృతుడిపై ద్వేషం తగ్గలేదని నేరం తీరు చూస్తుంటే అనిపిస్తోందని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. మృతదేహాన్ని ఈడ్చుకుంట తీసుకెళ్లి నాలాలో పడేశారని కోర్టు పేర్కొంది. అయితే, మూకదాడిలో భాగంగా ఈ హత్య జరగడం, ఘటన సమయంలో ప్రచారంలో ఉన్న తప్పుడు సమాచారం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ శిక్ష ఖరారు చేసినట్టు కోర్టు పేర్కొంది. నాటి అల్లర్లల్లో కొందరు అంకిత్ శర్మపై కత్తులు, రాడ్లు, రాళ్లతో దాడి చేసి హత్య చేశారు. అనంతరం మృతదేహాన్ని నాలాలో పడేశారు. మరుసటి రోజు ఉదయం మృతదేహం లభించింది. శరీరంపై 54 కత్తి పోట్లు ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. ఈ దాడిలో తాహిర్ కూడా ఉన్నట్టు దర్యాప్తులో తేలింది. కోర్టు తీర్పుపై తాహిర్ లాయర్ స్పందిస్తూ హైకోర్టులో అప్పీలు చేసుకుంటామని అన్నారు. తనకు న్యాయం కొంత ఆలస్యంగానైనా దక్కుతుందన్న నమ్మకం ఉందని తాహిర్ తెలిపాడు. ఢిల్లీ న్యాయశాఖ మంత్రి కపిల్ మిశ్రా కూడా ఈ తీర్పుపై స్పందిస్తూ తాహిర్‌కు యావజ్జీవం ఖరారు కావడంతో న్యాయం దక్కే దిశగా తొలి అడుగు పడిందని అన్నారు. అంకిత్ హత్య జరిగిన తీరు చూస్తే నిందితులకే మరణ శిక్షే తగినదని అభిప్రాయపడ్డారు. తాహిర్‌కు హైకోర్టులో మరణ శిక్ష పడుతుందని ఆశిస్తున్నట్టు తెలిపారు.

# తెలంగాణలో మరోమారు సర్ గడువు పొడిగింపు

### మరో వారం రోజులు పొడిస్తూ ఇసి ఆదేశాలు

### ఆగస్ట్ 10 వరకు పొడగించినట్లు వెల్లడి

హైదరాబాద్,జులై31( ప్రజా వీక్షణం ):

కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని మరోమారు పొడిగించింది. ఆగస్టు 10 వ తేదీ వరకు ఓటర్లు తమ వివరాలను బీఎల్‌వోలకు అందజేయాలని స్పష్టం చేసింది. బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించాలని ఆదేశాలు జారీ చేసింది. ఆగస్టు 17న డ్రాఫ్ట్ పబ్లికేషన్‌ను విడుదల చేస్తామని సెప్టెంబర్ 16వ తేదీ వరకు ÷-లకెయిములు, అభ్యంతరాలను స్వీకరిస్తామని వివరించింది. ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 15వ తేదీ వరకు క్లెయిములను అభ్యంతరాలను పరిష్కరిస్తామని , అక్టోబర్19న ఫైనల్ పబ్లికేషన్‌ను విడుదల చేస్తామని వెల్లడించింది. ఈ మేరకు తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియ గడువును మరోసారి పొడిగించారు. ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించే గడువును ఆగస్టు 10 వరకు పొడిగించారు. ఆగస్టు 3న ముగియాల్సిన గడువును 10వ తేదీ వరకు పొడిగిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంది. తొలుత ఈ గడువు జులై 24 వరకే ఉండగా ఆగస్టు 3కు పొడిగించారు. తాజాగా ఆ తేదీని ఆగస్టు 10కి మార్పు చేశారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 77.12 శాతం ఎన్యూమరేషన్ పూర్తయిందని ఈసీఐ తెలిపింది. హైదరాబాద్ జిల్లాలో 56.31 శాతం, రంగారెడ్డిలో 63.43, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 61.37 శాతం పూర్తయినట్లు పేర్కొంది. ఇదిలావుంటే కేంద్ర ఎన్నికల సంఘం సెక్రటరీ నవీన్ కుమార్ తెలంగాణలో పర్యటించారు. సర్ పక్రియను సమీక్షించేందుకు ఆయన రాష్ట్రానికి వచ్చారు. అంతకుముందు ఆయనకు తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి, అడిషనల్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వాసం వెంకటేశ్వర రెడ్డి స్వాగతం పలికారు. నవీన్ కుమార్ సుదర్శన్‌రెడ్డితో రాష్ట్రంలో జరుగుతున్న 'సర్' పక్రియ పురోగతిపై చర్చించారు. అనంతరం జీహెచ్ఎంసీ కమిషనర్, హైదరాబాద్ జిల్లా ఎలక్షన్ ఆఫీసుకు వెళ్లి అధికారులతో మాట్లాడారు.

# నకిలీ బంగారు ఆభరణాలతో టోకరా

### బ్యాంకులు, ఫైనాన్స్ కంపెనీల నుంచి రుణాలు

### మోసగాళ్లను పట్టుకున్న కారేపల్లి పోలీసులు

ఖమ్మం,జులై31( ప్రజా వీక్షణం ):

ఖమ్మం జిల్లా కారేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ బంగారు ఆభరణాలను తయారు చేసి బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలు, గోల్డ్ కొనుగోలు సంస్థలను మోసం చేస్తున్న ముఠాను కారేపల్లి పోలీసులు పట్టుకున్నారు. వివరాలను శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో సీఐ నూనావత్ సాగర్ వెల్లడించారు. ఈ కేసులో ఇప్పటివరకు ఇద్దరు నిందితులను అరెస్ట్ చేయగా, మరో నిందితుడు పరారీలో ఉన్నట్లు తెలిపారు. నిందితులు రాగితో ఆభరణాలను తయారు చేసి వాటిపై బంగారు పూత పూసి అసలైన బంగారంలా కనిపించేలా తయారు చేసేవారన్నారు. అనంతరం నకిలీ ఆభరణాలను వివిధ బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థల్లో తాకట్టు పెట్టి రుణాలు పొందడంతో పాటు, ప్రైవేట్ గోల్డ్ కొనుగోలు సంస్థలను సైతం మోసం చేసి అక్రమంగా డబ్బు సంపాదించినట్లు విచారణలో తేలిందన్నారు. ఈ క్రమంలో ఇల్లెందు ముత్తుట్ ఫైనాన్స్ లో 52 గ్రాముల బంగారం పెట్టించి రూ.3.90 లక్షలు తీసుకున్నారు. దానిని రిలీజ్ చేయించడానికి ప్లాన్ చేసి హైదరాబాద్ లోని 'మన గోల్డ్ కంపెనీ' ని సంప్రదించి వారి ప్రతినిధి ద్వారా మరో రూ.5.80 లక్షలు తీసుకుని పారిపోయారు. బాధితుల ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి నిందితులను అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. వారి వద్ద నుండి కారు, రూ.15 వేల నగదు, మొబైల్ పోన్ ను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. నిందితులను కారేపల్లి మండలం భాగ్యనగర్ తండాకు చెందిన గుగులోత్ సునీల్ కుమార్, కారేపల్లి మండల కేంద్రానికి చెందిన ముందాడా రామ్‌చందర్‌గా గుర్తించినట్లు తెలిపారు. మరో వ్యక్తి సూర్యతండాకు చెందిన దారవత్ రాకేష్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కారేపల్లి, కామేపల్లి ఎస్ఐలు భైరు గోపి, శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

# మహారాష్ట్రలో పెను విషాదం

### వరద నీటిలో కారు కొట్టుకుపోయిన ఘటన

### తల్లీ ఇద్దరు కూతుళ్లు దుర్మరణం

ముంబై,జులై31( ప్రజా వీక్షణం ):

మహారాష్ట్రలో పెను విషాదం చోటుచేసుకుంది. వరద నీటిలో కారు కొట్టుకుపోయిన ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు చనిపోయారు. తల్లీకూతుళ్లు ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గురువారం యవాత్మాల్ జిల్లాకు చెందిన అవినాష్ ఖందారే ఫ్యామిలీ కారులో అహిల్యానగర్‌లోని 'లోని' ప్రాంతానికి బయలుదేరింది. భారీ వర్షాల కారణంగా ధార్మా ఏరియాలో కుప్తీ నది పోటెత్తడంతో.. వరద నీరు అక్కడి ఓ బ్రిడ్జిపైకి వచ్చేసింది. కారు నడుపుతున్న అవినాష్ ఆ వరద నీటిని తక్కువ అంచనా వేశాడు. కారును బ్రిడ్జి మీదకు పోనిచ్చాడు.కారు వరద నీటిలో కొట్టుకుపోయింది. ఆ సమయంలో కారులో అవినాష్‌తో పాటు అతడి భార్య మాధవి, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. అందరూ నీటిలో కొట్టుకుపోయారు. అవినాష్ కారు నుంచి బయటపడి ఓ చెట్టును పట్టుకుని ప్రాణాలు రక్షించుకున్నాడు. మిగిలిన ముగ్గురు నీటి ప్రవాహంలో కొట్టుకుపోయారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసు, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ టీమ్స్ రంగంలోకి దిగాయి. నీటిలో కొట్టుకుపోయిన వారి కోసం రెస్క్యూ ఆపరేషన్స్ మొదలెట్టాయి. రెస్క్యూ సిబ్బంది శుక్రవారం యవాత్మాల్ జిల్లాలో తల్లీకూతుళ్ల మృతదేహాలను గుర్తించారు.

# అయోధ్య విరాళాల చోరీ వ్యవహారం

### పార్లమెంట్ ముందు ఎంపిల మాక్ విన్యాసం

న్యూఢిల్లీ,జులై31( ప్రజా వీక్షణం ):

అయోధ్యలోని రామమందిరంలో విరాళాల చోరీపై ప్రతిపక్ష ఎంపీలు వినూత్నంగా నిరసన తెలిపారు. శుక్రవారం పార్లమెంట్ ఆవరణలో ఒక వీధి నాటకాన్ని ప్రదర్శించారు. బీహార్‌లోని పూర్ణియా కాంగ్రెస్ ఎంపీ పప్పు యాదవ్ ఒక హిందూ సన్యాసి వేషంలో కనిపించారు. సమాజ్‌వాదీ పార్టీ మహిళా ఎంపీ ఒక భక్తురాలి పాత్రను పోషించారు. ఆ భక్తురాలు గుడి పేరు మీద డబ్బు సమర్పించగా, ఆ సన్యాసి 'దొంగతనం మా రక్తంలోనే ఉంది' అని చెబుతూ ఆ విరాళాన్ని తన జేబులో వేసుకున్నారు. కాగా, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కూడా ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. నిరసన ప్రదేశంలో ఉంచిన విరాళాల పెట్టెలో ప్రతీకాత్మక కానుకగా ఆయన డబ్బులు వేశారు. కొందరు ఎంపీలు కూడా విరాళాలు సమర్పించారు. ఆ తర్వాత యాదవ్ పాత్ర ఎంపీ ఆ విరాళాల పెట్టెను తీసుకుని నడుచుకుంటూ వెళ్ళిపోతారు. అక్కడ గుమిగూడిన ప్రతిపక్ష ఎంపీలు హర్షధ్వానాలు, నవ్వులతో హోరెత్తించారు. కానుకలు, అధికారాన్ని అపహరించారంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ ఆదేశం ఎవరు ఇచ్చారు?' అని రాసి ఉన్న పెద్ద బ్యానర్‌ను ప్రదర్శించారు.

GENERAL NEWS
01 శనివారం, ఆగస్టు 2026
10
www.prajaveekshanam.in
ప్రజావీక్షణం దినపత్రిక

## జపాన్‌కు డ్రైవర్ల శిక్షణపై భాగస్వామ్యం దిశగా అడుగులు..

### ఐటీడీఆర్ ను సందర్శించిన జపాన్ ప్రతినిధులు

ప్రజా వీక్షణం ముస్తాబాద్/ సిరిసిల్ల

జపాన్‌కు నైపుణ్యమైన భారతీయ ప్రొఫెషనల్ డ్రైవర్లను తీర్చిదిద్దే లక్ష్యంతో హనా విస్టా కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణలోని ఐటిడిఆర్ డ్రైవింగ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌తో దీర్ఘకాలిక భాగస్వామ్య అవకాశాలను పరిశీలించేందుకు సంస్థ ప్రతినిధులు జూలై 31, 2026న సైట్ విజిట్ నిర్వహించారు. ఇట్టి పర్యవేక్షణసంస్థ సీఈఓ సయూరి మత్సునో తెలంగాణ ఐఏఎస్ అధికారి హరి ప్రసాద్‌కు ఆదేశానుసరం పర్యవేక్షించారు. డ్రైవింగ్ శిక్షణ విధానం, మౌలిక సదుపాయాలు, శిక్షణ పరికరాలు, నిర్వహణ ప్రమాణాలు, మొత్తం శిక్షణ వాతావరణాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు.అలాగే, భారతీయ ప్రొఫెషనల్ డ్రైవర్లకు జపాన్‌లో ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా పరస్పర సహకారంపై చర్చించి, దీర్ఘకాలిక భాగస్వామ్యాన్ని ఏర్పరచుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ భాగస్వామ్యం అమల్లోకి వస్తే తెలంగాణ యువతకు జపాన్‌లో ఉపాధి అవకాశాలు మరింత విస్తరించే అవకాశం ఉందని భావిస్తున్నారు. పర్యవేక్షణలో జిల్లా రవాణాశాఖ అధికారి దేవునూరి శ్రీనివాస్, మోటారు వాహనాల తనిఖీ అధికారి వంశీధర్, ఐటీడీర్ ప్రిన్సిపాల్ దొరయ్ మురుగన్ పాల్గొన్నారు.

## హెల్త్ కేర్ ట్రస్ట్ నిధుల సద్వినియోగం

### అధికారులతో సమీక్షించిన సిఎస్ సంజయ్ జాజు

హైదరాబాద్,జూలై31( ప్రజా వీక్షణం ):

తెలంగాణ ఉద్యోగుల హెల్త్ కేర్ ట్రస్ట్‌పై రాష్ట్ర సీఎస్ సంజయ్ జాజు శుక్రవారం సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. హెల్త్ కేర్ ట్రస్ట్ నిధుల సద్వినియోగంపై సంబంధిత అధికారులకు సీఎస్ దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో పలు అశాలపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని మరింత బలోపేతం చేయాలని దిశానిర్దేశర చేశారు. చికిత్స ప్యాకేజీ రేట్లపై సమగ్ర సమీక్షకు నిర్ణయించినట్లు తెలిపారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ, సబ్ కమిటీల ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆయా ఆస్పత్రుల సేవల నాణ్యతపై నిరంతర పర్యవేక్షిస్తున్నట్లు స్పష్టం చేశారు. అత్యవసర వైద్య సేవలకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలని సీఎస్ సంజయ్ జాజు మార్గనిర్దేశర చేశారు. 24 గంటల హెల్ప్ సిస్టమ్, వేగవంతమైన అనుమతి పక్రియ చేపట్టాలని సూచించారు. ఉద్యోగులు, పెన్షనర్లకు ఆలస్యం లేకుండా వైద్య సహాయం అందజేయాలని ఆదేశించారు. పారదర్శకంగా, సమర్థవంతంగా ట్రస్ట్ నిర్వహించాలని సీఎస్ సంజయ్ జాజు సూచించారు.

## నకిలీ నంబర్ ప్లేట్లపై ఉక్కుపాదం

### విస్తృతంగా తనిఖీలు చేపట్టిన ట్రాఫిక్ పోలీసులు

హైదరాబాద్,జూలై31( ప్రజా వీక్షణం ):

హైదరాబాద్ నగరంలో వాహనాల నకిలీ నంబర్ ప్లేట్లపై ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. గత వారం రోజులుగా పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో నకిలీ నంబర్ ప్లేట్లు వినియోగిస్తున్న ఆరుగురిపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. సుల్తాన్‌బజార్, మెహదీపట్నం, బహదూర్‌పురాతోపాటు పెద్దపల్లి, మేడిపల్లి, కట్టంగూర్ ప్రాంతాల్లో ఈ కేసులు నమోదు చేశారు. అలాగే ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన పలు వాహనాలను పోలీసులు సీజ్ చేశారు. ప్రభుత్వం ఆమోదించిన హెచ్‌ఎస్‌ఆర్‌పీ నంబర్ ప్లేట్లు మాత్రమే చెల్లుబాటు అవుతాయని ఈ సందర్భంగా పోలీసులు సూచించారు. ఊ÷ాఖీఖ కాకుండా ఇతర నంబర్ ప్లేట్లు వాడితే మాత్రం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వాహనదారులను హెచ్చరించారు. నంబర్ ప్లేట్లపై స్టిక్కర్లు, డిజైన్లతోపాటు అంకెల మార్చడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. నకిలీ నంబర్ ప్లేట్లు వాడితే వాహనం సీజ్‌తో పాటు క్రిమినల్ కేసు నమోదు చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. చలానాల నుంచి తప్పించుకునేందుకు కొంతమంది వాహనదారులు నంబర్ ప్లేట్లు మారుస్తున్నారని ట్రాఫిక్ పోలీసులు తనిఖీల్లో గుర్తించారు. ఈ నేపథ్యంలో 'జీరో టాలరెన్స్' విధానంతో ముందుకు వెళ్తున్నట్లు ఈ సందర్భంగా హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు వెల్లడించారు.

## దేవరకద్ర టీయూడబ్ల్యూజే [ఐజేయూ] అధ్యక్షుడిగా యాకూబ్

### ఉపాధ్యక్షుడిగా శ్రీనువాసులు ఏకగ్రీవ ఎన్నిక.



ప్రజా వీక్షణం దేవరకద్ర, మహబూబ్‌నగర్ జిల్లా:

జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న టీయూడబ్ల్యూజే (ఐజేయూ) యూనియన్ దేవరకద్ర నియోజకవర్గంలో నిర్వహించిన ముఖ్య సమావేశంలో నూతన మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఈ సందర్భంగా పలువురు విలేకరులకు నూతన సభ్యత్వాలను అందజేశారు. సమావేశానికి జిల్లా అధ్యక్షుడు కాటం నాగరాజు గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి, జిల్లా కోశాధికారి జిల్లేల రఘు, జిల్లా కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు. నియోజకవర్గంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, యూనియన్ బలోపేతం, ఐక్యత, భవిష్యత్తు కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, అక్రమ కేసుల నుంచి రక్షణ, హెల్త్ కార్డుల సాధన వంటి ప్రధాన అంశాలపై టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని జిల్లా నాయకత్వం స్పష్టం చేసింది. ఈ సమావేశంలో దేవరకద్ర మండల టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోగా, అధ్యక్షుడిగా యాకూబ్ (వార్త దినపత్రిక), ఉపాధ్యక్షుడిగా శ్రీనువాసులు, ప్రధాన కార్యదర్శిగా సారంగం, సంయుక్త కార్యదర్శిగా మీర్జా వాసిం బేగ్, కోశాధికారిగా ప్రశాంత్ ఎన్నికయ్యారు. ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా షఫీ, రాజేందర్ గౌడ్, నరేష్ కుమార్, జంగం రవి, సంతోష్, సాయికిరణ్, రాఘవేందర్, పవన్ కళ్యాణ్, ఎం.డి. ఫరీద్ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు అంకిత భావంతో పనిచేయాలని, ప్రతి విలేకరి సమస్య పరిష్కారానికి యూనియన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కొందరు సీనియర్ జర్న లిస్టులు మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమం కోసం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నిరంతరం పోరాడుతోందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి మరింత బలంగా ఉద్యమాలు చేపడతామని నూతన కమిటీ స్పష్టం చేసింది.

## నాణ్యమైన చేపల ఆహారాన్ని ప్రజలకు అందించడమే లక్ష్యం

### ఫిష్ క్యాంటీన్‌ను పరిశీలించి నిర్వహణ, పరిశుభ్రతపై సమీక్ష

### మాసబ్‌ట్యాంక్ ఫిష్ క్యాంటీన్‌ను సందర్శించిన మంత్రి వాకిటి శ్రీహరి

హైదరాబాద్,జూలై31( ప్రజా వీక్షణం ):

ఫిష్ క్యాంటీన్ సేవలను మరింత మంది ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు / క్రీడల శాఖ మంత్రి శ్రీ వాకిటి శ్రీహరి దిశానిర్దేశం చేశారు. చేపలు అధిక ప్రోటీన్లు, పోషకాలు కలిగిన ఆహారమని, ప్రజలు చేపల వినియోగాన్ని పెంచుకోవాలని సూచించారు. క్యాంటీన్‌ను ఆధునిక సౌకర్యాలతో మరింత అభివృద్ధి చేసి ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని ఆదేశించారు. శుక్రవారం మాసబ్‌ట్యాంక్‌లోని రాష్ట్ర మత్స్యశాఖ ప్రధాన కార్యాలయాన్ని మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రికి మత్స్యశాఖ డైరెక్టర్ శ్రీమతి నిఖిల, అదనపు డైరెక్టర్ శ్రీ మురళీకృష్ణతో పాటు శాఖ అధికారులు ఘన స్వాగతం పలికారు. మత్స్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫిష్ క్యాంటీన్‌ను సందర్శించి, అక్కడి నిర్వహణ, పరిశుభ్రత, ఆహార నాణ్యత, వినియోగదారులకు అందిస్తున్న సేవలను పరిశీలించారు. క్యాంటీన్‌లో అందుబాటులో ఉన్న చేపల వంటకాలు, మెనూ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, చేపలు అత్యంత పోషక విలువలు కలిగిన ఆహారమని, ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపర్చడంలో చేపల వినియోగం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. నాణ్యత, పరిశుభ్రత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా ఆహారాన్ని అందించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని మరింత మంది ప్రజలకు ఫిష్ క్యాంటీన్ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, క్యాంటీన్‌ను మరింత ఆధునికంగా అభివృద్ధి చేయాలని సూచించారు.



## నకిలీ ఎరువులు కొని మోసపోవద్దు

### లైసెన్స్ పొందిన డీలర్ల వద్దే కొనండి

### రైతులకు వ్యవసాయ శాఖ హెచ్చరిక

హైదరాబాద్,జూలై31( ప్రజా వీక్షణం ):

తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లోని రైతులు.. నకిలీ ఎరువులు కొనుగోలు చేసి.. ఇబ్బంది పడుతున్నట్లు వ్యవసాయశాఖకు ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయశాఖ వెంటనే అప్రమత్తమైంది. దాంతో రైతులకు కీలక సూచనలు చేసింది. నకిలీ డీఏపీ ఎరువులు కొనుగోలు చేయవద్దని రైతులకు స్పష్టం చేసింది. లైసెన్స్ పొందిన డీలర్ల వద్ద మాత్రమే ఎరువులు కొనాలని సూచించింది. ఎరువులు కొనుగోలు చేసిన తర్వాత.. బిల్లు తప్పనిసరిగా తీసుకుని భద్రపరచుకోవాలని విజ్ఞప్తి చేసింది. తక్కువ ధర పేరుతో ఎరువులు కొని మోసపోవద్దని రైతులకు తెలంగాణ వ్యవసాయ శాఖ వివరించింది. రహదారి పక్కన, లారీల్లో విక్రయించే ఎరువులు కొనవద్దని రైతులకు విజ్ఞప్తి చేసింది. అలాగే ఎరువుల సంచిపై తయారీ, గడవు తేదీలతోపాటు ఎంఆర్‌పీ వివరాలు తప్పనిసరిగా పరిశీలించాలని రైతులను కోరింది. అనుమానాస్పద ఎరువుల బస్తాలను గుర్తిస్తే.. వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయాలని రైతులకు సూచించింది. తక్కువ ధర పేరుతో మోసాలకు గురికావద్దని రైతులను హెచ్చరించింది. జిల్లాల్లో టాస్క్‌ఫోర్స్ తనిఖీలను వ్యవసాయ శాఖ ముమ్మరం చేసింది. నకిలీ ఎరువుల తయారీ, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించింది. అప్రమత్తతే రైతుల పెట్టుబడికి రక్షణ అని స్పష్టం చేసింది. ఈ మేరకు వ్యవసాయ శాఖ సంచాలకులు బి. గోపి కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. అయితే రాష్ట్రంలోని ఐదు జిల్లాలు ముఖ్యంగా రంగారెడ్డి, సూర్యాపేట, కరీంనగర్, నాగర్‌కర్నూల్, వికారాబాద్‌లో నకిలీ ఎరువుల ఘటనలు వెలుగులోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో నకిలీ ఎరువుల విక్రేతలపై కేసులు నమోదు చేశారు. అలాగే నిందితులను అరెస్ట్ చేశారు. వారు నిల్వ చేసిన ఎరువుల బస్తాలను స్వాధీనం చేసుకుని.. వాటిని సీజ్ చేశారు.

## ఉజ్జయిని మహంకాళి బోనాలు

### 2 నుంచి 4 వరకు ట్రాఫిక్ ఆంక్షలు

హైదరాబాద్,జూలై31( ప్రజా వీక్షణం ):

సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర సందర్భంగా ఆగస్టు 2 ఆదివారం నుంచి 4 మంగళవారం వరకు నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ప్రకటించారు. ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర సందర్భంగా మహంకాళి ఆలయం చుట్టూ రెండు కిలోమీటర్ల పరిధిలో ప్రత్యేక ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేయనున్నారు. పొగాకు బజార్, సుభాష్ రోడ్, హిల్ స్ట్రీట్ రహదారులను తాత్కాలికంగా మూసివేయనుండగా, జనరల్ బజార్ నుంచి మహంకాళి ఆలయం వైపు వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేయనున్నారు. ప్యాట్నీ, ప్యారడైజ్, రాణిగంజ్, ఘాస్‌మండి, బైబిల్ హౌస్, కర్బాలా ప్రాంతాల్లో ట్రాఫిక్‌ను ప్రత్యామ్నాయ మార్గాలకు మళ్లించనున్నారు. భక్తుల సౌకర్యార్థం హరిహర కళాభవన్, మహబూబ్ కాలేజీ, సీఎంఆర్ మాల్, వెస్లీ కాలేజ్, జింఖానా గ్రౌండ్, స్వప్నలోక్‌తో పాటు మొత్తం 14 ప్రత్యేక పార్కింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్యాట్నీ నుంచి ట్యాంక్‌బండ్ వెళ్లే వాహనాలను ప్యారడైజ్, క్లాక్ టవర్ మీదుగా మళ్లించనుండగా, ప్యారడైజ్ నుంచి ఎంజీ రోడ్ వెళ్లే వాహనాలను సింధీ కాలనీ మీదుగా డైవర్ట్ చేయనున్నారు. అలాగే ఆర్టీసీ బస్సులకు కూడా ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేశారు. ప్రయాణికులు ముందుగానే తమ ప్రయాణాన్ని ఎ÷-లాన్ చేసుకుని, ట్రాఫిక్ పోలీసుల సూచించిన ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలని అధికారులు సూచించారు.

## తెలంగాణలో వైన్ టూరిజం అభివృద్ధికి అవకాశాలు

### అమెరికాలోని వైనరీని పరిశీలించిన మంత్రి జూపల్లి

### రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో వైనరీల ఏర్పాటుకు అవకాశం

### ద్రాక్ష రైతులకు ప్రోత్సాహం.. స్థానికంగా ఉపాధి అవకాశాలు

హైదరాబాద్,జూలై31( ప్రజా వీక్షణం ):



తెలంగాణలో వైన్ టూరిజం అభివృద్ధికి ఉన్న అవకాశాలను పరిశీలిస్తున్నట్లు అబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. అమెరికా పర్యటనలో భాగంగా వర్జీనియాలోని లీస్‌బర్గ్‌లో ఉన్న స్టోన్ టవర్ వైనరీని మంత్రి సందర్శించారు. సెల్లార్ టూర్‌లో పాల్గొని వైనరీ నిర్వహణ, వైన్ తయారీ పక్రియను అధ్యయనం చేశారు. అమెరికా పర్యటనలో భాగంగా వర్జీనియాలోని అష్‌బర్న్‌లో ఉన్న ఓ వైనరీని మంత్రి సందర్శించి, అక్కడి నిర్వహణ, వైన్ తయారీ విధానాలను అధ్యయనం చేశారు. వైనరీ ప్రతినిధులతో మాట్లాడి ద్రాక్ష సాగు, వైన్ తయారీకి అనువైన రకాలు, ప్రాసెసింగ్, ఫెర్మెంటేషన్, నిల్వ, బాట్లింగ్, నాణ్యతా ప్రమాణాలు, మార్కెటింగ్ తదితర అంశాలపై ఆరా తీశారు. ద్రాక్ష తోటలు, వైనరీలను పర్యాటకంతో అనుసంధానిస్తూ గైడెడ్ టూర్లు, హాస్పిటాలిటీ, సందర్శకులకు ప్రత్యేక అనుభూతులను కల్పిస్తున్న విధానాన్ని పరిశీలించారు. ల్గ÷దరాబాద్‌కు సమీపంలోని రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో ద్రాక్ష తోటలు, వైనరీల ఆధారిత పర్యాటక అభివృద్ధికి అవకాశాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లో వాతావరణ పరిస్థితులు, ద్రాక్ష సాగుకు అనుకూలత, స్థలాల ఎంపిక, పెట్టుబడి నమూనాలను అధ్యయనం చేసి ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. వైన్ టూరిజం ద్వారా పర్యాటకులకు వినూత్న అనుభూతిని అందించడంతో పాటు ద్రాక్ష రైతులకు ప్రోత్సాహం, ప్రైవేటు పెట్టుబడుల ఆకర్షణ, స్థానికంగా ఉపాధి అవకాశాల కల్పనకు అవకాశం ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ పర్యాటక విధానం 2025-30లో భాగంగా రాష్ట్రంలో వినూత్న పర్యాటక ఉత్పత్తులను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. తెలంగాణ టూరిజం కాన్‌క్లేవ్‌లో రూ.15 వేల కోట్లకు పైగా పెట్టుబడులతో పలు పర్యాటక ప్రాజెక్టులకు ఒప్పంద ప్రతిపాదనలు వచ్చాయని, వాటిలో రాష్ట్రంలోనే తొలిసారిగా వైనరీ వాక్‌త్రూ అనుభూతితో కూడిన వైన్‌యార్డ్ రిసార్ట్ కూడా ఉందన్నారు. ఇందులో ద్రాక్ష సాగు, వైన్ తయారీ, బాట్లింగ్ వరకు మొత్తం పక్రియను సందర్శకులు ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం కల్పించడంతో పాటు సంప్రదాయ పద్ధతిలో ద్రాక్షను తొక్కే 'గ్రేప్ స్టాంపింగ్' అనుభూతిని కూడా పొందవచ్చన్నారు. అంతర్జాతీయంగా విజయవంతమైన నమూనాలు, అత్యుత్తమ విధానాలను అధ్యయనం చేసి, నిబంధనలకు అనుగుణంగా ద్రాక్ష తోటలు, వైనరీలు, హాస్పిటాలిటీ, స్థానిక వంటకాలను అనుసంధానిస్తూ తెలంగాణకు అనువైన వైన్ టూరిజం నమూనాను అభివృద్ధి చేసే అవకాశాలను పరిశీలిస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. మంత్రి వెంట ప్రభుత్వ విప్ యెన్నెం శ్రీనివాస్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఉన్నారు.

## హైడ్రా ,శాంతా శ్రీరాం కన్‌స్ట్రక్షన్ కంపెనీ కేసు

### రంగనాథ్‌ను తొలగించాంటూ వెలువడ్డ ఉత్తర్వులు

హైదరాబాద్,జూలై31( ప్రజా వీక్షణం ):

హైడ్రా ,శాంతా శ్రీరాం కన్‌స్ట్రక్షన్ కంపెనీ కేసులో తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులు వెలువడ్డాయి. లోతుకుంట భూముల వ్యవహారంలో ఇటీవల ఉన్నత న్యాయస్థానం విచారణ జరిపింది. కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారంటూ హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను తప్పించాలని సీఎస్‌ను హైకోర్టు కోరిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో దానికి సంబంధించిన ఉత్తర్వులు వెలువడ్డాయి. హైడ్రా కమిషనర్ కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించారన్నది సుస్పష్టమని హైకోర్టు అందులో పేర్కొంది. వివాదాస్పద ఆస్తిలోకి యంత్రాలు, సిబ్బందితో వెళ్లడం చట్టవిరుద్ధమని తెలిపింది. రంగనాథ్‌ను వీలైనంత త్వరగా బదిలీ చేయాలని.. ఆయన స్థానంలో మరొకరిని నియమించాలని సీఎస్‌కు సూచించింది. టాటా మోహన్‌రావు కేసులో సుప్రీంకోర్టు ఉత్తర్వులను ఈ సందర్భంగా ఉదహరించింది. చట్టపాలన మాత్రమే కొనసాగాలని.. వ్యక్తుల ఆధిపత్యం పెరిగితే ప్రజాస్వామ్యానికి మరణ శాసనం అవుతుందని పేర్కొంది.

# ప్రజావీక్షణం
దినపత్రిక

SPORTS/ BUSINESS

01 శనివారం, ఆగస్టు 2026

www.prajaveekshanam.in




# 23 ఏళ్ల తర్వాత సౌతాఫ్రికాలో వన్డే ప్రపంచకప్..

### జింబాబ్వే,, నమీబియా పాటు సంయుక్తంగా ఆతిథ్యం

వన్డే ప్రపంచకప్ 2027 టోర్నీకి సంబంధించిన 12 వేదికల వివరాలను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) అధికారికంగా ప్రకటించింది. 2027 వన్డే ప్రపంచకప్ టోర్నీకి సౌతాఫ్రికాతో పాటు జింబాబ్వే, నమీబియా సంయుక్తంగా ఆతిథ్యం ఇవ్వనున్న సంగతి తెలిసిందే. ఈ వన్డే సిరీస్‌లో మొత్తం 57 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ 57 మ్యాచ్‌లు 12 వేదికల్లో జరగనున్నాయి. ఇందులో సౌతాఫ్రికాలో 8 వేదికలు, జింబాబ్వేలో 3, నమీబియాలో ఒక వేదికను ఐసీసీ ఖరారు చేసింది. 2027 వన్డే ప్రపంచకప్ కోసం పూర్తిగా కొత్త ఫార్మాట్‌ను ప్రవేశపెట్టారు. కొత్తగా సూపర్ సిరీస్, సూపర్ 7 వంటి రౌండ్లను చేర్చారు. అంతర్జాతీయ వన్డేల్లో 12 నుంచి 14వ ర్యాంకుల్లో ఉన్న జట్లు ప్రపంచకప్‌కు అర్హత సాధించడానికి సూపర్ సిరీస్ క్వాలిఫయర్స్‌లో ఆడుతాయి. ఇందులో గెలిచిన ఒక జట్టు మాత్రమే ప్రపంచకప్ లీగ్ దశకు అర్హత సాధిస్తుంది.ప్రధాన టోర్నీకి అర్హత సాధించిన 12 జట్లను రెండు గ్రూప్‌లుగా విభజిస్తారు. ప్రతీ గ్రూప్‌లో 6 జట్లు ఉంటాయి. తమ గ్రూప్‌లో ఇతర జట్లతో ఒక్కోసారి తలపడుతాయి. ఇలా లీగ్ దశలో మొత్తం 30 మ్యాచ్‌లు జరుగుతాయి. ప్రతీ గ్రూప్ నుంచి టాప్ -3 టీమ్స్.. అలాగే రెండు గ్రూప్‌ల్లో కలిపి మెరుగైన ప్రదర్శన కనబర్చి మరో జట్టు సూపర్-7 దశకు అర్హత సాధిస్తోంది. సూపర్ 7లో రౌండ్ రాబిన్ పద్ధతిలో మొత్తం 21 మ్యాచ్‌లు జరుగుతాయి. ఈ సూపర్-7 పాయింట్స్ టేబుల్‌లో అగ్రస్థానంలో నిలిచిన టాప్-4 టీమ్స్ సెమీఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. అగ్రస్థానంలో నిలిచిన జట్టు నాలుగో స్థానంలో నిలిచిన టీమ్‌తో తొలి సెమీఫైనల్ ఆడుతోంది. రెండో స్థానంలో నిలిచిన జట్టు మూడో స్థానంలో నిలిచిన టీమ్‌తో రెండో సెమీఫైనల్ ఆడుతోంది. సెమీస్‌లో గెలిచిన జట్ల మధ్య ఫైనల్ జరుగుతోంది.

**స్టేడియాల పూర్తి వివరాలు..**

**సౌతాఫ్రికా**

1. వాండరర్స్ స్టేడియం, జోహన్నెస్‌బర్గ్
2. సెంచూరియన్, ష్వాన్
3. న్యూలాండ్స్ క్రికెట్ గ్రౌండ్, కేప్ టౌన్
4. కింగ్స్‌మీడ్ క్రికెట్ గ్రౌండ్, డర్బన్
5. సెయింట్ జార్జ్ పార్క్, కిబెరా
6. మాంగాంగ్ ఓవల్, బ్లూమ్‌ఫోంటైన్
7. బోలాండ్ పార్క్, పార్ల్
8. బఫ్ఫలో పార్క్

**జింబాబ్వే**

9. హరారే స్పోర్ట్స్ క్లబ్, హరారే
10. క్వీన్స్ స్పోర్ట్స్ క్లబ్, బులావాయో 11. ఫాల్ మోషి-ఓవా-దున్యా అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం, విక్టోరియా ఫాల్స్

**నమీబియా**

12. నమీబియా క్రికెట్ స్టేడియం, విండ్‌హోక్



# కామన్వెల్త్ గేమ్స్‌లో మెరిసిన సీమా కళీరామన్

### మహిళల డిస్కస్ త్రో విభాగంలో కాంస్య పతకం భారత్‌కు అథ్లెటిక్స్‌లో లభించిన నాలుగో పతకం

గ్లాస్గోలో జరుగుతున్న కామన్వెల్త్ గేమ్స్ 2026లో మహిళల డిస్కస్ త్రో విభాగంలో సీమా కాంస్య పతకం సాధించి, భారత అథ్లెటిక్స్ చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించారు. భారత సైన్యంలో పనిచేసిన మాజీ బాస్కెట్‌బాల్, జావెలిన్ త్రో క్రీడాకారుడి కుమార్తె అయిన ఈ 27 ఏళ్ల అథ్లెట్, కామన్వెల్త్ వేదికపై అద్భుత ప్రదర్శనతో మూడో స్థానంలో నిలిచారు. ఈ టోర్నీలో భారత్‌కు అథ్లెటిక్స్‌లో లభించిన నాలుగో పతకం ఇది. ఈ పోటీలో సీమా ప్రయాణం సులువుగా ఏమీ సాగలేదు. మొత్తం ఆరు ప్రయత్నాల్లో పలుమార్లు డిస్కస్ పక్కనే ఉన్న నెట్‌కు తగలడంతో నాలుగు త్రోలు ఫౌల్ అయ్యాయి. అయినప్పటికీ, ఒత్తిడికి లోనుకాకుండా కేవలం రెండు చెల్లుబాటు అయ్యే త్రోలతోనే తన నిలకడను చాటుకుని, కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ పతకాన్ని తన ఖాతాలో వేసుకున్నారు. క్రీడా రంగంలో సాధారణంగా పెళ్లి, ప్రసూతి తర్వాత మహిళా అథ్లెట్ల కెరీర్ ముగుస్తుందనే అభిప్రాయం ఉంటుంది. కానీ సీమా విషయంలో 'మాతాత్వం' ఒక అడ్డంకిగా కాకుండా, ఆమె కెరీర్‌ను సరికొత్త మలుపు తిప్పిన అంశంగా మారింది. 2022లో ఆమె కుమారుడు రుద్ర జన్మించకముందు సీమా వ్యక్తిగత ఉత్తమ ప్రదర్శన 48.08 మీటర్లుగా ఉండేది. ప్రసూతి విరామం తర్వాత 11 నెలల పాటు క్రీడలకు దూరంగా ఉన్న ఆమె, 2024లో బలమైన పునరాగమనం చేసి తన మార్కును 57.19 మీటర్లకు మెరుగుపరుచుకున్నారు. ఈ ఏడాది భువనేశ్వర్‌లో జరిగిన ఇండియన్ ఛాంపియన్‌షిప్‌లో ఏకంగా 59.73 మీటర్ల దూరానికి డిస్కస్ విసిరి కెరీర్ బెస్ట్ రికార్డును నమోదు చేశారు.మె భర్త, కోచ్ రవీందర్ కళీరామన్ కూడా జాతీయస్థాయి (యు-18, యు-20) డిస్కస్ త్రో ఛాంపియన్ కావడం విశేషం. ఆయన శిక్షణలోనే సీమా శిక్షణ పొందుతున్నారు. ఒకవైపు క్రీడల్లో రాణిస్తూనే, భివానీలోని చౌదరి బన్సీలాల్ విశ్వవిద్యాలయం నుంచి ఆమె ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో పీహెచ్‌డీ పూర్తి చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. సీమా కామన్వెల్త్ పతక ప్రయాణం అనేక ఆటంకాలతో సాగింది. తీవ్రమైన మోకాళ్ల గాయం కారణంగా ఆమె దాదాపు మూడు సంవత్సరాలకు పైగా క్రీడలకు దూరమయ్యారు. ఆమె కెరీర్ ముగిసిపోయిందనుకున్న వేళ, పట్టుదలతో పునరావాసం పొంది, మళ్లీ జాతీయస్థాయిలో వెలుగులోకి వచ్చారు. 2025 జాతీయ క్రీడల్లో స్వర్ణ పతకం సాధించిన సీమా, ఆ తర్వాత జాతీయ టైటిల్‌తో పాటు 2026 సౌత్ ఆసియన్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచారు. ఈ విజయాల పరంపర ఆమెను 2026 ఆసియా గేమ్స్ మరియు కామన్వెల్త్ గేమ్స్‌కు ఎంపిక అయ్యేలా చేసింది. గాయం నుంచి కోలుకుని, అమ్మగా మారి, పరిశోధకురాలిగా కొనసాగుతూ అంతర్జాతీయ పతకాన్ని ముద్దాడిన సీమా కళీరామన్ విజయం.. కష్టాల్లోనే ఛాంపియన్లు తయారవుతారని మరోసారి నిరూపించింది.



# ప్రపంచ కప్‌కు భువనేశ్వర్ ను తీసు కోవాలి

### టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్

2027 వన్డే ప్రపంచకప్ కోసం టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ తన ప్రతిపాదిత భారత జట్టును ప్రకటించాడు. ఆశ్చర్యకరంగా ఈ టోర్నీకి రిషభ్ పంత్, మహమ్మద్ షమీ వంటి సీనియర్ ఆటగాళ్లు అవసరం లేదని చెప్పిన అశ్విన్.. 36 ఏళ్ల భువనేశ్వర్ కుమార్‌ను కచ్చితంగా తీసుకోవాలని పేర్కొన్నాడు. అయితే 2022 జనవరిలో భువనేశ్వర్ కుమార్ భారత్ తరఫున చివరి వన్డే మ్యాచ్ ఆడాడు.ఐపీఎల్ 2026 సీజన్‌లో ఆర్‌సీబీ విజేతగా నిలవడంలో భువనేశ్వర్ కుమార్ కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. 28 వికెట్లతో సత్తా చాటి అత్యధిక వికెట్లు తీసిన రెండో బౌలర్‌గా నిలిచాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లోనూ మెరుగైన ప్రదర్శన చేశాడు. తాజాగా తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా వన్డే ప్రపంచకప్ 2027 జట్టు గురించి మాట్లాడిన అశ్విన్.. సౌతాఫ్రికా కండిషన్స్‌కు భువనేశ్వర్ కుమార్ బౌలింగ్ సరిగ్గా సరిపోతుందని అభిప్రాయపడ్డాడు.వెంటనే భువనేశ్వర్ కుమార్‌ను జట్టులోకి తీసుకొని మెగా టోర్నీకి సిద్ధం చేయాలని టీమిండియా మేనేజ్‌మెంట్‌ను అశ్విన్ కోరాడు. దేశవాళీ క్రికెట్ టోర్నీలు ఆడి భువనేశ్వర్ కుమార్ కూడా ఫిట్‌నెస్ నిరూపించుకోవాలని అతనికి సలహా ఇచ్చాడు. 'సౌతాఫ్రికా కండిషన్స్‌లో భువనేశ్వర్ కుమార్ వంటి బౌలర్ టీమిండియాకు అవసరం. అతని అనుభవం జట్టుకు కలిసొస్తుంది. అతను వెంటనే ఫస్ట్ క్లాస్ క్రికెట్, విజయ్ హజారే ట్రోఫీ వంటి టోర్నీలు ఆడి ఫిట్‌నెస్ నిరూపించుకోవాలి. సౌతాఫ్రికాలో వన్డే ప్రపంచకప్ ఆడేందుకు సిద్ధం కావాలి.'అని అశ్విన్ పేర్కొన్నాడు. అశ్విన్ ఎంపిక చేసిన జట్టులో రిషభ్ పంత్, సంజూ శాంసన్, మహమ్మద్ షమీతో పాటు వాషింగ్టన్ సుందర్‌లకు అవకాశం కల్పించలేదు. అదే విధంగా కుర్రాళ్లైన వైభవ్ సూర్యవంశీ, అభిషేక్ శర్మ, శివమ్ దూబే, రవిబిష్ణోయ్‌లను తీసుకోలేదు. యశస్వి జైస్వాల్, రుతురాజ్ గైక్వాడ్, రవీంద్ర జడేజా, అర్ష్‌దీప్ సింగ్‌లకు మాత్రం అవకాశం దక్కవచ్చని పేర్కొన్నాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, జస్‌ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, హర్షిత్ రాణా, మహమ్మద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్, హార్దిక్ పాండ్యాలను తప్పకుండా వన్డే ప్రపంచకప్ ఆడాల్సిందేనని అశ్విన్ తెలిపాడు. ఫస్ట్ ఛాయిస్ వికెట్ కీపర్‌గా కేఎల్ రాహుల్‌ను ఎంపిక చేసిన అశ్విన్.. రెండో కీపర్‌గా ఇషాన్ కిషన్‌ను ఎంచుకున్నాడు.



# శ్రీలంకతో టెస్ట్ సిరీస్‌కు జస్ప్రీత్ బుమ్రా

### ఫిట్‌నెస్ పరీక్షలో నెగ్గిన బుమ్రా

### ఆగస్టు 15న టెస్టు సిరీస్ ప్రారంభం

భారత క్రికెట్ అభిమానులకు గుడ్ న్యూస్. టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో తన ఫిట్‌నెస్ పరీక్షను విజయవంతంగా పూర్తి చేసుకున్నాడు. దీంతో జస్ప్రీత్ బుమ్రా శ్రీలంకతో జరగనున్న రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌కు పూర్తిగా అందుబాటులో ఉంటాడు.భారత్, శ్రీలంకల మధ్య రెండు టెస్టుల సిరీస్ ఆగస్టు 15న ప్రారంభం కానుంది. రెండో టెస్టు ఆగస్టు 23న జరగనుంది. అంతకుముందు జస్ప్రీత్ బుమ్రా లభ్యతపై సందేహాలు వ్యక్తమయ్యాయి.శ్రీలంక పర్యటనకు భారత టెస్ట్ జట్టులో ఫిట్‌నెస్ క్లియరెన్స్‌కు లోబడి జస్ప్రీత్ బుమ్రాను ఎంపిక చేశారు. కానీ ఇప్పుడు వైద్య బృందం అతనికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ)లో జరిగిన తప్పనిసరి ఫిట్‌నెస్ పరీక్షలో జస్ప్రీత్ బుమ్రా విజయవంతంగా ఉత్తీర్ణుడయ్యాడు. ఇంగ్లండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో తగిలిన గాయం నుంచి జస్ప్రీత్ బుమ్రా పూర్తిగా కోలుకున్నాడు. అందువల్ల జస్ప్రీత్ బుమ్రా శ్రీలంకతో జరిగే రెండు టెస్టుల్లోనూ భారత పేస్ బౌలింగ్ విభాగానికి నాయకత్వం వహించనున్నాడు. ఈ గాయం కారణంగా లార్డ్స్‌లో జరిగిన మూడో వన్డేకు బుమ్రా దూరమయ్యాడు.భారత జట్టు ఇప్పటికే గాయాల సమస్యలతో సతమతమవుతున్న తరుణంలో బుమ్రా రీ-ఎంట్రీ ఇచ్చాడు. బుమ్రా రాక బౌలింగ్ విభాగాన్ని బలోపేతం చేసి, ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ప్రచారంలో భారత్ అవకాశాలను పటిష్టం చేస్తుంది.

**శ్రీలంక పర్యటనకు భారత జట్టు:**

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), కేఎల్ రాహుల్ (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), దేవదత్ పడిక్కల్, సాయి సుదర్శన్ (ఫిట్‌నెస్ క్లియరెన్స్‌కు లోబడి), ధృవ్ జురేల్ (వికెట్ కీపర్), రవీంద్ర జడేజా, జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, గుర్నూర్ బ్రార్, సరాంశ్ జైన్.

ప్రజావీక్షణం
దినపత్రిక




# రామాయణ మూవీలో డ్రెస్సింగ్‌పై సోషల్ మీడియాలో రచ్చ

బాలీవుడ్ దర్శకుడు నితీష్ తివారీ ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న పౌరాణిక చిత్రం 'రామాయణం' ట్రైలర్ విడుదలైనప్పటి నుంచీ పలు అంశాలపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నది. తాజాగా ఈ చిత్రంలో రాణి కైకేయి పాత్రలో నటిస్తున్న ప్రముఖ నటి లారా దత్తా తొలి లుక్‌పై నెటిజన్లు రకరకాల కామెంట్లు చేస్తున్నారు. త్రేతాయుగంలో సాగిన పురాణ గాథ ఆధారంగా రూపొందుతున్న ఈ సినిమాలో, లారా దత్తా ధరించిన మోడ్రన్ డిజైనర్ బ్లౌజ్, స్టైలిష్ హెయిర్‌స్టైల్ పట్ల పలువురు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. త్రేతాయుగ కాలానికి తగినట్లుగా కాకుండా, ప్రస్తుత కాలానికి తగ్గట్టుగా నీట్‌గా కుట్టిన డిజైనర్ బ్లౌజ్, హెయిర్, సెలూన్ స్టైల్ హెయిర్‌స్టైల్‌తో లారా కనిపించడంపై విమర్శలు వస్తున్నాయి. త్రేతా యుగంలో ప్లెయిన్ రా సిల్క్ చీరలు, హెవీ స్టోన్ ఎంబ్రాయిడరీ, కాంట్రాస్ట్ బ్లౌజ్‌లు ఎవరూ డిజైన్ చేసేవారు? అంటూ కొందరూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఇక లారా దత్తా లుక్ చూస్తుంటే రామాయణంలా కాకుండా, ఏవో ఏక్తా కపూర్ టీవీ సీరియల్ షూటింగ్‌లో పాల్గొన్నట్లుగా ఉందని మరికొందరు కామెంట్ చేశారు. ఇక సినిమా మేకర్స్ తీసుకున్న ఈ సృజనాత్మక స్వేచ్ఛ, కాస్ట్యూమ్ డిజైన్ పై వస్తున్న విమర్శలపై చిత్ర యూనిట్ ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి! మహర్షి వాల్మీకి రామాయణం, తులసీదాస్ రామచరితమానస్ ఆధారంగా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి నితీష్ తివారీ దర్శకత్వం వహిస్తుండగా, నమిత్ మల్హోత్రా నిర్మిస్తున్నారు. ఈ భారీ బడ్జెట్ చిత్రంలో రణబీర్ కపూర్, యశ్, సాయి పల్లవి, రవి దూబే, అరుణ్ గోవిల్, వివేక్ ఒబెరాయ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా 2026 దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

# వారణాసి వాయిదా ప్రచారాలకు చెక్

దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా మెగా ప్రాజెక్ట్ వారణాసిపై గత కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో వినిపిస్తున్న వాయిదా ప్రచారాలకు ఫుల్ స్టాప్ పడింది. ఈ సినిమా ప్రకటించిన తేదీకే విడుదల కానుందని చిత్ర యూనిట్‌కు చెందిన విశ్వసనీయ వర్గాలు స్పష్టం చేసినట్లు సమాచారం. దీంతో అభిమానుల్లో నెలకొన్న సందిగ్ధతకు తెరపడింది. ప్రస్తుతం భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'వారణాసి' ఒకటి. సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా, గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా జోనాస్ హీరోయిన్‌గా నటిస్తుండగా, మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ ముగ్గురు స్టార్‌ల కలయికతో పాటు రాజమౌళి దర్శకత్వం కావడంతో ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల ఈ సినిమా విడుదల వాయిదా పడే అవకాశం ఉందంటూ సోషల్ మీడియాలో పలు కథనాలు వైరల్ అయ్యాయి. భారీ విజువల్ ఎఫెక్ట్స్, విస్తృత స్థాయిలో జరుగుతున్న నిర్మాణ పనుల కారణంగా విడుదల తేదీ మారొచ్చని ప్రచారం జరిగింది. అయితే చిత్ర యూనిట్ వర్గాల సమాచారం ప్రకారం అలాంటి పరిస్థితి ఏదీ లేదని, సినిమా ముందుగా ప్రకటించినట్లుగానే 2027 ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుందని తెలుస్తోంది. ప్రస్తుతం సినిమా షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు ప్రణాళిక ప్రకారమే కొనసాగుతున్నాయని సమాచారం. ఇప్పటికే కీలక షెడ్యూళ్లు పూర్తయ్యాయని, మిగిలిన పనులను కూడా నిర్ణీత గడువులో పూర్తి చేసేలా చిత్రబృందం పని చేస్తోందని తెలుస్తోంది. 'వారణాసి' విడుదలకు ఇంకా 250 రోజులు మాత్రమే మిగిలి ఉండటంతో అభిమాను ల్లో ఉత్సాహం మరింత పెరిగింది. రాజమౌళి ప్రతి సినిమాను అంతర్జాతీయ స్థాయిలో రూపొందించే తీరు, మహేష్ బాబు తొలిసారి ఆయన దర్శకత్వంలో నటిస్తుండటం, ప్రియాంక చోప్రా రీఎంట్రీ వంటి అంశాలు ఈ చిత్రాన్ని మరింత ప్రత్యేకంగా నిలబెడుతున్నాయి. భారీ బ్జడెట్‌తో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి రూపొందుతున్న ఈ చిత్రం భారతీయ సినిమా స్థాయిని మరో మెట్టుకు తీసుకెళ్తుందనే అంచనాలు ఉన్నాయి. విడుదల తేదీపై స్పష్టత రావడంతో ఇకపై చిత్రబృందం నుంచి టీజర్, పోస్టర్లు, ఇతర ప్రచార కార్యక్రమాలకు సంబంధించిన వరుస అప్‌డేట్లు వచ్చే అవకాశం ఉందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.



# దీపావళి బరిలో సూర్య 47 మూవీ

**కథానాయకుడు సూర్య ఇటీవలే 'కరుప్ప' సినిమా విజయంతో తదుపరి చిత్రాల విషయంలో జోరు పెంచిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో వచ్చే నెల ఆయన... మమితా బైజు ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన 'విశ్వనాథ్ అండ్ సన్స్' సినిమాతో ప్రేక్షకుల్ని మరోసారి పలకరించనున్నారు. అయితే తాజాగా సూర్య, కథానాయిక నజ్రియా జంటగా రూపొందుతున్న 'సూర్య 47' చిత్రం కూడా విడుదల తేదీని ఖరారు చేసుకున్నట్లు తెలిసింది. 'ఆవేశం' ఫేమ్ జీతూ మాధవన్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాని చిత్రబృందం దీపావళికి విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తుందట. దీపావళికి విడుదల ఖరారైతే ఈ ఏడాది సూర్య ఖాతాలో మూడు చిత్రాలు చేరనున్నాయి. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ముస్తాబవుతున్న ఈ సినిమాలో నస్లేన్ కీలకపాత్ర పోషిస్తున్నాడు.**

# 3న అగాధ ట్రైలర్ విడుదలకు సన్నాహాలు

సీనియర్ దర్శకుడు, నిర్మాత ఎంఎస్ రాజు మరోసారి దర్శకుడిగా ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం 'అగాధ'. మిస్టికల్ డివైన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో కామాక్షి భాస్కర్ల ప్రధాన పాత్రలో నటిస్తుండగా, ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, టీజర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచాయి. తాజాగా ఈ సినిమా ట్రైలర్ విడుదల తేదీని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఆగస్టు 3 మధ్యాహ్నం 12 గంటలకు 'అగాధ' ట్రైలర్‌ను విడుదల చేయనున్నారు. ఈ ట్రైలర్ ద్వారా సినిమా కథ, ఆధ్యాత్మిక నేపథ్యం, మిస్టరీ ఎలిమెంట్స్‌పై మరింత స్పష్టత ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. విడుదలకు ముందే ప్రేక్షకుల్లో ఆసక్తిని మరింత పెంచేలా ట్రైలర్ ఉండబోతుందనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి. శ్రీ ఆది వరాహ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కాశీ విశాలాక్షి బలుసు ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, అజయ్ కెఆర్ సమర్పిస్తున్నారు. కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలను ఎంఎస్ రాజు స్వయంగా నిర్వహించడం విశేషం. తన కెరీర్‌లో ఎన్నో విజయవంతమైన చిత్రాలు అందించిన ఆయన, ఈసారి విభిన్నమైన ఆధ్యాత్మిక థ్రిల్లర్‌తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ చిత్రంలో కామాక్షి భాస్కర్లతో పాటు శ్రవణ్ రెడ్డి, ఉల్కా గుప్తా, జోవికా విజయ్ కుమార్, సిజ్జు, రోషన్, శ్రేయా రాణి రెడ్డి కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రతి పాత్రకూ కథలో ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుందని చిత్రబృందం చెబుతోంది. భారీ స్థాయిలో రూపొందిన 'అగాధ' చిత్రం ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఒకేసారి విడుదల కానుండటంతో ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో తీసుకురాబోతున్నారు. ఇప్పటికే ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేసిన చిత్రబృందం, ట్రైలర్ విడుదల అనంతరం మరింత దూకుడుగా ప్రమోషన్స్ నిర్వహించనుంది. మిస్టరీ, ఆధ్యాత్మికత, థ్రిల్లింగ్ అంశాల సమ్మేళనంగా తెరకెక్కిన ఈ చిత్రం ఎంఎస్ రాజుకు దర్శకుడిగా మరో విజయాన్ని అందిస్తుందా అనే ఆసక్తి సినీ అభిమానుల్లో నెలకొంది.






# తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే నటనలో అడుగుపెట్టా

## అందాల తార ప్రీతి ముకుందన్ అంతరంగం

తాను నటనని కెరీర్‌గా ఎంచుకోవడానికి తల్లిదండ్రుల ప్రోత్సాహమే కారణమని అందాల తార ప్రీతి ముకుందన్ అభిప్రాయపడింది. ఇటీవల 'బ్లాస్ట్', 'హృదయం మురళీ'లాంటి చిత్రాలలో వైవిధ్యమైన పాత్రల్లో కనిపించి ఆకట్టుకుంది ప్రీతి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన మొదటి ఆడిషన్‌కు సంబంధించిన ఓ ఆసక్తికర సంగతిని పంచుకుంది. మా ఫ్యామిలీలో అందరం చదువుపైనే ఎక్కువ దృష్టి పెట్టే వాళ్లం. మా వాళ్లు చదువులో నన్ను ఎంతగా ప్రోత్సహించేవారో.. నేను నా మనసుకు నచ్చినట్టు కూడా నడుచుకోవాలని అంతే పట్టుదలతో ఉండేవారు. అందుకే కెరీర్ ప్రారంభంలో కొంత కాలం మోడలింగ్ చేశాను. 18 ఏళ్ల వయసులోనే నాకు ఓ చిత్రంలో నటించే అవకాశం వచ్చింది. అప్పుడు నటనపై నాకంత నమ్మకం లేక ఆడిషన్ ఇవ్వలేనని చెప్పేశా. కానీ మా అమ్మానాన్న 'నువ్వు ఇది ఎందుకు ప్రయత్నించకూడదని ఆడిషన్‌కు వెళ్లమని ప్రోత్సహించారు. దాంతో ఆడిషన్‌లో నా వంతు నేను ప్రయత్నించాను కానీ, ఆ పాత్ర దక్కలేదు. కానీ నా తల్లిదండ్రులు నాలో ఆత్మవిశ్వాసాన్ని నింపిన క్షణమది. చిత్రపరిశ్రమ ఓ కొత్త ప్రపంచం. మా వాళ్లకి దాని గురించి ఏ మాత్రం తెలియదు కానీ, మనసుకి నచ్చింది చేయమని చెప్పడంతోనే నా ప్రయాణం మొదలైంది. ఆ తర్వాతే నెమ్మదిగా నటన పట్ల అభిరుచి పెరిగి, సినిమాని ప్రేమించడం మొదలు పెట్టానని అంది.

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com